RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :285 మంగళవారం ఫిబ్రవరి 10, 2026, పేజీలు -20 వెల :5/-

## తెలంగాణను శాసించే శక్తి మునుగోడుదే

తెలంగాణ పత్రిక ప్రతినిధి:



మరోసారి ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్. తెలంగాణ రాజకీయాలను శాసించే రోజు మునుగోడు గడ్డ నుంచే వస్తుంది. మునుగోడు ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణని శాసించే రోజు తప్పక వస్తుంది. ప్రత్యేక రాష్ట్రం వచ్చినా ప్రజల కష్టాలు మాత్రం ఇంకా తీరలేదు.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

## మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి

వివరాలు 2లో



## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

### 11న పోలింగ్‌కు ఎన్నికల సంఘం సర్వం ఏర్పాట్లు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి - మిగతా2లో

## రాజకీయంగా దెబ్బతీసే కుట్ర

### మహిళతో సంబంధం పై ఆర్జెడి నేత తేజ్‌ప్రతాప్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:



అనుష్కా యాదవ్ అనే మహిళతో తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు ఇప్పుడు ఆమెతో తాను కుమార్తెను కన్నట్లు వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్‌పెద్ద కుమారుడు, ఆర్జేడీ బహిష్కృత నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ -మిగతా2లో

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

### రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం

### ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి

తెలంగాణ పత్రిక ప్రతినిధి:



మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని,హైదరాబాద్ తరహాలో -మిగతా2లో

## ఓటు కోసం నేతల పాట్లు

### ఎక్కడెక్కడో ఉన్న వారి కోసం ఆరా



తెలంగాణ పత్రిక ప్రతినిధి: మున్సిపాలిటీ ఎన్నికలకు ఒక్కరోజే సమయం ఉండడంతో ఓట్లు వేసే వారి గురించి అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. ఉపాధి, - మిగతా2లో



## మున్సిపల్ ఎన్నికల వేళ

### రెండ్రోజులు పాటు మద్యం దుకాణాలు బంద్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మద్యం ప్రియులకు మున్సిపల్ ఎన్నికలు షాక్ ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కీలక ప్రకటన చేసింది. రెండు రోజుల వైన్స్ బంద్ కానున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమవుతోంది - మిగతా2లో

## పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా



తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేనోళ్లు ఇప్పుడెట్ల అభివృద్ధి చేస్తారని మంత్రి పొంగులేటి -మిగతా2లో

## రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

### ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:



రేవంత్ రెడ్డికి పాలన చేత కావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను -2లో



## బండి సంజయ్, గంగుల తీరుతో కరీంనగర్ అవినీతిమయమైంది

### పదేళ్లలో కరీంనగర్ నిర్లక్ష్యానికి గురయిందని విమర్శ

తెలంగాణ పత్రిక ప్రతినిధి: కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. వీరి తీరుతో కరీంనగర్ -మిగతాు12లో

## రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు, హత్యలు

### సిఎం రేవంత్ పై ఎంపి డికె అరుణ ఆరోపణలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రంలో మహిళల పై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ -మిగతా2లో



## భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు

### రూ. 5,000 కోట్ల దందాను పసిగట్టిన జిఎస్టీ ఇంటిలిజెన్స్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లో భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు అయ్యింది. ఫినటెక్ ముసుగులో రూ. 5,000 కోట్ల దందాను డైరెక్టర్ -మిగతా12లో

## రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం

### దుబ్బాక ప్రచారంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే విమర్శించారు. 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. మెదక్ రావాలంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని హరీశ్‌రావు -మిగతా2లో



## రాజకీయంగా దెబ్బతీసే కుట్ర

-మొదటిపేజీ తరువాయి

ఆర్జేడీ నేతలు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అనుష్కా యాదవ్ అనే మహిళతో తనకు సంబంధాలు ఉన్నట్లు వస్తున్న వార్తలపై తేజ్ ప్రతాప్ అభ్యంతరం తెలిపారు. ఆధారరహితంగా వదంతులు వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కుట్ర వెనక మహువా నియోజకవర్గ ఆర్జేడీ ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఉన్నాడన్నారు. తన సోదరుడు తేజస్వీ యాదవ్‌కు సన్నిహితులైన పలువురు ఆర్జేడీ నేతలు తన రాజకీయ జీవితాన్ని దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నారని చెప్పారు. అందులో భాగంగానే ఓ మహిళతో తనకు అక్రమ సంబంధం ఉన్నట్లు తప్పుడు వార్తలు సృష్టించి పార్టీ నుంచి బహిష్కరించేలా చేశారని తేజ్ ప్రతాప్ ఆరోపించారు. ఇప్పుడు ఆ మహిళకు కుమార్తె పుట్టినట్లు వస్తున్న వార్తలు తనను తీవ్ర వేదనకు గురి చేస్తున్నాయన్నారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్తానని తెలిపారు. తేజ్ ప్రతాప్ 2018లో బీహార్ మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యను వివాహం చేసుకున్నారు. అయితే వీరి మధ్య విభేదాలు రావడంతో కొన్నేళ్లుగా విడిగా ఉంటున్నారు. ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల సమయంలో తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ప్రత్యక్షమైంది.

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

-మొదటిపేజీ తరువాయి

మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీ లోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధి పై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఓటు కోసం నేతల పాట్లు

-మొదటిపేజీ తరువాయి

బరిలో ఉన్న అభ్యర్థులు తమ వార్డులోని ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారు.. ఎవరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని ఆరా తీస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు.మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఒక్క రోజే ఉండడంతో గెలుపే లక్ష్యంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా పలువురు అభ్యర్థులు హామీలతో పాటు ఆఫర్లు ఇస్తున్నారు. గంపగుత్త ఓట్లను రాబట్టేందుకు కుల సంఘాలకు భారీగా తాయిలాలతో గాలం వేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణాల్లో ఓటర్లు వివిధ పనులో బీజీగా ఉంటుండడంతో అభ్యర్థులు తెల్లవారగానే ఓటర్ల ఇళ్లకు అభ్యర్థులు తమ అనుచరగణంతో కాలనీల్లోని పలువురి ఇళ్లకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో ఆయా వార్డుల్లో ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థుల గుర్తులతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ తమకే ఓటు వేయాలని ప్రాధేయపడుతున్నారు. ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ దేవుళ్ళు ఓటు వేసి ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాల్సిందే. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో ఓటు కీలకం కానుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు ఒక్కో ఓటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ

-మొదటిపేజీ తరువాయి

ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. 13 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఆయా మున్సిపాలిటీల పరిధిలోని మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 9వ తేదీ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి 11 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల, అబ్కారీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా 13వ తేదీ వరకు ఫలితాల నేపథ్యంలో వైన్స్, బార్లు మూసివేయనున్నారు. మరోవైపు.. సోమవారంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సాయంత్రానికి మైకులు మూగబోయాయి. గతానికి భిన్నంగా ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు పై చేయి సాధించాలన్న పట్టులతో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలతో పాటు ఆయా పార్టీల నుంచి రెబల్స్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రచారంలో మునిగి తేలారు. ర్యాలీలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటల మోతలతో ప్రచారాన్ని హోరెత్తించారు.

## పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, అధికారంలో ఉన్నప్పుడు దొర పోకడ తప్ప పేదోల కష్టాలు తెలుసుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పంచాయితీల్లో మద్దుత తెలిపనట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రాజమద్దతు తమకు ఉందన్నారు. చివరి రోజు ఆయన సుగిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరేనని చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తున్నామన్నారు. 'ప్రస్తుతం ఉన్నది దొరల పాలన కాదు.. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం' అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇవ్వకుండా కమీషన్ల కోసం రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టారని విమర్శించారు. మొదట విడతగా రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఏప్రిల్‌లో రెండో విడతతో పాటు మరో మూడు విడతల్లో ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

-మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతు న్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళు తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

-మొదటిపేజీ తరువాయి

అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఖీక్ష), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరచడానికి 137 స్టాంరగ్ రూమ్‌లు, ఫలితాల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కల్పించారు. దీని ద్వారా ఎన్నికల సంఘం అధికారులు నేరుగా పోలింగ్ సరళిని పర్యవేక్షించవచ్చు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి 14న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ , డిప్యూటీ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియ జరుగుతుంది. చివరగా ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, ప్రత్యేక సమావేశంతో ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

# రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

-మొదటిపేజీ తరువాయి

మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని బరాబర్ అడుగుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వెంటపడుతూనే ఉంటామని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిస్తే కల్యాణలక్ష్మీ డబ్బులతో పాటు తులం బంగారం ఇస్తానని అబద్దాలు చెప్పిండని అన్నారు. కానీ ఇప్పుడు మొఖం బాగోలేక అద్దం పగులగొట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్‌లోనే రైతుబంధు పడేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ తెలిపారు. నువ్వు పెట్టినవా తీసేయడానికి.. రెండేళ్లలో ఈ పొట్టోడు ఏం పీకిండని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే నీ వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాను తెచ్చింది అభివృద్ధి చేసింది కేసీఆర్ అని తెలిపారు. సింగరేణి కాంట్రాక్టులను రేవంత్ రెడ్డి తన బామ్మర్దికి కట్టబెట్టిండని పేర్కొన్నారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టామని ఫేక్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో ఆధారాలు ఉండకూడదని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో నిప్పు పెట్టి తగులబెట్టారని మండిపడ్డారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని గల్లా పట్టుకుని అడగండని ఓటర్లకు పిలుపునిచ్చారు. తులం బంగారం ఎప్పుడిస్తావని అడగాలన్నారు. రేవంత్ రెడ్డికి ఓటుతోనే కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. బూతుల ముఖ్యమంత్రికి పోలింగ్ బూత్‌లోనే బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వార్డుల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇదిలావుంటే అసలు కాంగ్రెస్ వాళ్లు మసకబడితే నకిలీ తెలుగుదేశపోడు ముఖ్యమంత్రి అయ్యిండని రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లిలో కేటీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అసలైన కార్యకర్తలు, నాయకులకు విలువ లేదన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాళ్ల మీద పెత్తనం చేసుకో అంతే కానీ కేసీఆర్‌ను ఒక్క మాటంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.

## రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో మహిళల పై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి పై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ఎలాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

## రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం

-మొదటిపేజీ తరువాయి

అన్ని జిల్లాలు తిరుగుతున్న రేవంత్ రెడ్డి ఉమ్మడి మెదక్‌కు వచ్చేందుకు ముఖం లేదని విమర్శించారు.ఇక్కడ హరీశ్‌రావు ఉన్నాడని భయపడుతున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చారు.. కానీ రేవంత్ పాలన అంత తుస్సే అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీలో హరీశ్‌రావు పర్యటించారు. చెల్లాపూర్ వార్డులో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్‌ను రేవంత్ తిడుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి అభివృద్ధి పథకాలు అమలు చేయడం కేసీఆర్ తప్పా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావని.. పథకాలు అమలు చేస్తే వస్తాయని హితవుపలికారు. బూతులు మాట్లాడే రేవంత్‌కు పోలింగ్ బూత్‌లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పంద్రాగస్టుకల్లా రుణమాఫీ పూర్తి చేస్తానని దేవుళ్లపై రేవంత్ రెడ్డి ఒట్లు పెట్టిండని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలు, గారడీలపై మెదక్ ప్రజలు నిలదీస్తారని ఇటువైపు చూడటం లేదని పేర్కొన్నారు. మెదక్‌లో రేవంత్ రెడ్డి ఒక్క వార్డులో కూడా గెలవడని తెలిపారు. రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ లేదు కానీ.. స్కామ్ క్యాలెండర్ అయితే ఇచ్చిండని విమర్శించారు. ప్రతి నెల ఏదో ఒక కుంభకోణం తెరపైకి తీసుకొచ్చాడని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి సురుకుపెట్టాలని అన్నారు. దుబ్బాక ఓటర్ల దెబ్బకు రేవంత్ రెడ్డికి దిమ్మ తిరగాలని అన్నారు. అలా కాకుండా కాంగ్రెస్‌కే ఓటేస్తే.. పథకాలు ఎగబెట్టినా నాకే ఓట్లు వేశారని రేవంత్ రెడ్డి అంటారని తెలిపారు. దుబ్బాకలో కాంగ్రెస్ ఏదైనా అభివృద్ధి చేస్తే చూపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# కార్మిక వ్యతిరేక విధానాల పై కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు

**- ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, తెలంగాణ పత్రిక



కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన 4 లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడుదాం! పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం. 2026, ఫిబ్రవరి 12న, దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం. తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండల కేంద్రంలో కార్మికుల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది.

**కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలి**

బోయిన్‌పల్లి మండలంలో అనేక రంగాల్లో పనిచేస్తున్న హమాలి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, బీడీ మహిళా కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, ఆశ వర్కర్లు, విద్యుత్ సంస్థ హెల్పర్లు, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, యువత పెద్ద ఎత్తున కేంద్ర బీజేపీ అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి, లేబర్ కోడ్‌లు బిల్లు రద్దు చేయాలని పిలుపునిచ్చారు.

**సమ్మె విజయవంతం చేయాలి**

ఈ సందర్భంగా జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్ మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి, పోరాడి సాధించుకున్న 8 గంటల పని సమయాన్ని ఎత్తివేసి, 12 గంటలు కార్మికులు పనిచేయాలనే బిల్లును రద్దు చేయించడానికి ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లచ్చయ్య, అంజయ్య, శంకరవ్వ, రాములు తదితరులు పాల్గొన్నారు. కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# యూజీసీ నెట్ లో అర్హత సాధించిన ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 9



ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం డిసెంబర్ 2025 లో నిర్వహించిన యూజీసీ నెట్ అర్థశాస్త్ర విభాగంలో తొలి ప్రయత్నంలోనే విజయం సాధించి ఏకకాలం లోనే అసిస్టెంట్ ప్రొఫెసర్ అండ్ పిహెచ్డి ప్రవేశం కొరకు అర్హత సాధించిన అధ్యాపకులు జరుపుల శ్రీనివాస్ అర్థశాస్త్ర జూనియర్ లెక్చరర్ ని కళాశాల ప్రిన్సిపల్ డినాగభూషణం, అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ పాల్గొన్నారు. శ్రీనివాస్ ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ,తను మారుమూల ప్రాంతంలోని పాటిమీద తండా గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబం నుండి,తన తల్లిదండ్రుల, సహకారము, ప్రోత్సాహంతో ఇంటర్మీడియట్ తర్వాత ఐఐటి ఖరగ్పూర్ విశ్వ విద్యాలయంలో, అర్థశాస్త్రం లో పీజీ పూర్తి చేసి ఇటీవల కాలంలో 2025 బ్యాచ్ లో జూనియర్ లెక్చరర్ గా నియామకం కాబడి, కాంపిటీటివ్ స్పిరిట్ ని అలాగే కొనసాగిస్తూ, ఈనాడు యు జి సి నెట్ లో 87.96 స్కోర్ తో అర్హత సాధించడం జరిగింది అన్నారు. దీనికి తల్లిదండ్రులు, భార్య సహకారం తనను ప్రోత్సహించాయని, అలాగే ప్రిన్సిపాల్,తోటి అధ్యాపక బృందం ప్రోత్సాహం ఉందన్నారు. తనకు యూనివర్సిటీ కి వెళ్లి అక్కడ విద్యార్థులకు బోధన చేయాలని, వారు ఉన్నత స్థాయికి చేరుకునేలా చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్

**- పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశం పై స్పష్టమైన అవగాహన అవసరం**

**- అడిషనల్ కలెక్టర్ పాండు**

సంగారెడ్డి ఫిబ్రవరి 09 (తెలంగాణ పత్రిక) న్యూస్...




ఎన్నికలలో అత్యంత కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలని జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆయన హితవు పలికారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలించేందుకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ హాజరై మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లు పరిశీలకులుగా మాత్రమే వ్యవహరించాలని, ఓటింగ్ మరియు కౌంటింగ్ రోజుల్లో పూర్తిస్థాయి ప్రక్రియను గమనించి, గమనించిన అంశాల పై నివేదికలను లిఖితపూర్వకంగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు తమ విధులు, బాధ్యతల పరిధిలోనే పనిచేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరించి ఆయా మున్సిపాలిటీల పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లకు బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై మైక్రో అబ్జర్వర్లు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను సమర్థవంతంగా పరిశీలించగలుగుతారని అన్నారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని, గమనించిన అంశాలను వెంటనే జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అన్ని అంశాలను జాగ్రత్తగా గమనిస్తూ, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలు , తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో ఎన్నికల శిక్షణల నోడల్ అధికారి రామాచారి, డీఈఓ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ నర్సింగ్, మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్, మైక్రో అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- ఫిబ్రవరి 11న వేతనంతో కూడిన సెలవు మంజూరు**

**- జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 09 ( తెలంగాణ పత్రిక )

ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వాణిజ్య, దుకాణం, వ్యాపార సంస్థలలో పని చేసే కార్మికులకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులు సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దుకాణ, వాణిజ్యసంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు ఫిబ్రవరి 11 బుధవారం రోజున మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలన్నారు. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ జరిగే సమయంలో షిఫ్ట్ లో ఉన్న ఉద్యోగులకు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు సిబ్బందికి కూడా తప్పనిసరిగా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1988 చట్టప్రకారము యజమానులు తప్పనిసరి గా మూసివేసి కార్మికులకు



వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకొబడతాయని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రచారంలో దూసుకు వెళ్తున్న 22వ వార్డు కౌన్సిలర్..


**- బుర్ర రమాదేవి సదానందం గౌడ్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక:



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని భూపాలపల్లి ఆదరిస్తే అభివృద్ధి చేస్తా అంటూ వార్డు ఓటర్లను కలిసేందుకు ఇంటింటా ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. భూపాలపల్లి అభివృద్ధికి తన వంతు కృషి చేసి అభివృద్ధి చేస్తామన్నారు. టిఆర్ఎస్ 22వ వార్డు కౌన్సిలర్ అయినా నన్ను కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. భూపాలపల్లి లో ఉంటూ ప్రజా సమస్యలు పై పని చేసేందుకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు.తనకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామన్నారు. 22 వ వార్డు కౌన్సిలర్ బుర్ర రమాదేవి సదానందం గౌడుల కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారంలో దూసుకు వెళుతూ ప్రచారం నిర్వహించారు.భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి దంపతుల అండదండలతో 22 వార్డ్ కౌన్సిలర్ గా నిలిచిన మమ్ము ఆశీర్వదిస్తే అండగా ఉంటామన్నారు.

# గెలుపు ఎవరిదో? జహీరాబాద్ మునిపాలిటీలో భారీ ప్రచారం



తెలంగాణ పత్రిక జహీరాబాద్(ప్రతినిధి) ఫిబ్రవరి 09,

మున్సిపల్ ఎన్నికల గడువు సమిపిస్తుండటంలో స్థానికంగా జహీరాబాద్ మున్సిపాలిటీ సిటును దక్కించుకొనడం లో అన్ని పార్టీలు తమ తమ ప్రచార నాయకులను రంగంలోకి దించుతున్నారు.అది అలా ఉండగా ఏకంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇటివల మంత్రి అజారోద్దీన్ ని రంగంలోకి దించి ప్రచారం చేయడం లో ప్రతి పక్షాలు ఐన బిఆర్ఎస్,బిజెపి లు దీనిని తప్పు పట్టాయి.రాష్ట్రంలో కేవలం మైనార్టీల ఓటు బ్యాంకు కోసమే వాళ్లకి మంత్రి పదవి ఇచ్చారని,ప్రతిపక్షాలు అన్నాయి.అది అలా ఉండగా ఆదివారం మాజీ మంత్రి వర్యులు ఐన హరీష్ రావు కోహిర్ మున్సిపాలిటీ మరియు జహీరాబాద్ మిన్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ కేవలం బిఆర్ఎస్ తోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం అని, మైనార్టీల అభివృద్ధి కోసం మైనార్టీ బంధు మరియు మైనార్టీల రెసిడెన్సీయల్ స్కూల్లు,హాస్టల్స్,షాదిముబారక్,స్కాలర్ షిప్ లు,ఇలా ఎన్నో చేసాము అని అన్నారు. అలాగే బీజేపీ కూడా కేవలం ప్రజలను ఓటు బ్యాంకు లాగానే వాడుకొంటున్నారని అన్నారు. ఎప్పటికి బిఆర్ఎస్, బిజెపితో పొత్తు పెట్టుకోబోదు అని ఆయన అన్నారు. మున్సిపాలిటీ విజయంలో అన్ని పార్టీ నాయకులు తమ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## 17వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి యలమందుల నరసయ్య గెలుపు దిశగా విస్తృత ప్రచారం.



కోదాడ : ఫిబ్రవరి 09 (తెలంగాణ పత్రిక).

ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని 17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి యలమందుల నరసయ్య కోరారు. సోమవారం కార్యకర్తలు అభిమానులు నాయకులు పెద్దలు యువకులు మహిళలతో కలిసి గెలుపు దిశగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి యలమందుల నరసయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ రెండు సంవత్సరాల అధికారంలోనే కోదాడ మరింత అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్న సందర్భంగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 17వ వార్డు ప్రజల ఓటు తో అత్యధిక మెజార్టీతో విజయం సాధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో మరెన్నో నిధులు తీసుకువచ్చి17వ వార్డు ను అభివృద్ధి లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని వార్డు ప్రజలారా మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్, మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రెసిడెన్షియల్‌లో హెల్త్ క్యాంప్



భిక్కనూరు ఫిబ్రవరి 09 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని సిద్ధిరామేశ్వరనగర్ గ్రామంలో గల తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలలో హెల్త్ క్యాంపును డాక్టర్ దివ్య సందర్శించి విద్యార్థులకు పలు పరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలకు తగుమందులు సూచించి పంపిణీ చేయడంజరిగింది, అనంతరం హాస్టల్లోనే డైనింగ్ ఆల్ కిచెన్ను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు,ఈ క్రమంలో హాస్టల్ ప్రిన్సిపల్ ఎస్ రఘు, వైస్ ప్రిన్సిపల్ బి కిషన్, హెల్త్ సూపర్వైజర్ రాజు,వైద్య సిబ్బంది సతీష్,ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ, ఏఎన్ఎం యాదమ్మ ,ఆశకార్యకర్త నీలిమ, పాఠశాల/కళాశాల ఉపాధ్యాయలు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## 27వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ షాబుద్దీన్ గెలుపు దిశగా విస్తృత ప్రచారం.



కోదాడ : ఫిబ్రవరి 09 (తెలంగాణ పత్రిక)

ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని 27వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ షాబుద్దీన్ కోరారు. సోమవారం కార్యకర్తలు అభిమానులు నాయకులు పెద్దలు యువకులు మహిళలతో కలిసి గెలుపు దిశగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి షేక్ షాబుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ రెండు సంవత్సరాల అధికారంలోనే కోదాడ మరింత అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్న సందర్భంగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 27వ వార్డు ప్రజల ఓటు తో అత్యధిక మెజార్టీతో విజయం సాధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో మరెన్నో నిధులు తీసుకువచ్చి27వ వార్డు ను అభివృద్ధి లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని వార్డు ప్రజలారా మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్, మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.ద

## ఆదరి స్తే అభివృద్ధి చేసి చూపిస్తా..

**- 4 వార్డ్ కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి కన్నం యుగేశ్వర్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక:

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని4వార్డ్ కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి కన్నం యుగేశ్వర్ గతంలో కౌన్సిలర్ గా ఉన్నప్పుడు వార్డులలో గణేష్ మండపాలను నిర్మాణం చేపట్టి, ప్రజలకు అందుబాటులో ఉండిపని చేసిన నన్ను ఓటర్లు తమను ఆదరించి ఆశీర్వదిస్తే తాను ప్రజల వెంట ఉండి పనిచేస్తానని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించి ఓటర్ల రుణం తీర్చుకుంటామన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంఅందిస్తున్న పేద ప్రజలకు అందేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. తన గెలుపుకు ఇంటింట ప్రచారంలో భాగంగా హనుమాన్ నగర్, గాంధీ చౌక్ తదితర ప్రాంతాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.తన గెలుపుకు బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వెనంపల్లి పాపన్న, గీత సెల్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల తిరుపతిగౌడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఇంటింటా ప్రచారం ముమ్మరం చేస్తూ4 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కన్నం యుగేశ్వర్ గెలుపే లక్ష్యంగా ప్రచారం ముందుకు దూసుకు వెళ్తు తమ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు బిజెపి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ఓటర్ల కోరుకున్నారు.

## ఆశతో కాదు ఆశయంతో వస్తున్న మీ బిడ్డగా వస్తున్న ఓట్లు వేసి దీవించండి

**- దోటి చాందిని కిరణ్ కుమార్**

**- విస్తృతంగా పర్యటించిన గేటర్ హైదరాబాద్ 19వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాని**



చందూరు ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

చందూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి గ్రేటర్ హైదరాబాద్ 19వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మున్సిపాలిటీ పరిధి లోని వార్డులో విస్తృతంగా పర్యటించారు. పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ... పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి అంతా ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం చేసినదేనని స్పష్టం చేశారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిపై ఏమాత్రం ధ్యాస లేదు ఎమ్మెల్యే కు లేదని, బిజెపి ఓటు వేయాలని కోరారు. ప్రజలు అభివృద్ధి వైపు నిలబడాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పాల్గొన్న బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు ఓటర్లను అభ్యర్థిస్తూ.. తమను గెలిపిస్తే వార్డులను అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తామని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డుల వారీగా కౌన్సిలర్స్, పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షుడు రామాంజనేయులు, కోమటి వీరేశం, బోడ ఆంజనేయులు,శీను,నాయకులు తదితరులుపాల్గొనిప్రచారాన్ని హోరెత్తించారు.

## ఫిబ్రవరి 12న జరగబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్**

**- నిజాంపేట్ చౌరస్తాలో సమ్మె వాల్ పోస్టర్ల విడుదల**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం నిజాంపేట్ చౌరస్తాలోని గాంధీ విగ్రహం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ పలు ముఖ్యమైన నాలుగు డిమాండ్లను లేవనెత్తారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. వేతనాల పెంపు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నా మున్సిపల్ కార్మికుల జీతాలు పెరగడం లేదన్నారు. కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. పని దినాలు పెంచి రాష్ట్ర ప్రభుత్వంపై 40% భారం వేయడం వల్ల



ప్రయోజనం లేదన్నారు. ఏకపక్ష ఒప్పందాలతో అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు ఏకపక్షంగా ఉన్నాయని, ఇది దేశ ప్రయోజనాలకు విరుద్ధమని ఆరోపించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు ఆశి యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, భాగ్యమ్మ, నర్సమ్మ, ముత్యాలు, సైదమ్మ, కవిత, కృష్ణ, శేఖర్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ జండా ఎగరవేయాలి

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక:

భూపాలపల్లి మున్సిపాలిటీకి గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటర్లు తమ ఓటును బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు సోమవారం భూపాలపల్లి లో మున్సిపల్ ప్రచారంలో పాల్గొన్నారు.గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు జిల్లా చేసింది, మెడికల్ కాలేజీ,100 పడకల ఆస్పత్రి, ఎస్పీ ఆఫీస్ ఇచ్చింది కేసీఆర్ కాదా తెలంగాణ తెచ్చింది కాలేశ్వరం కట్టింది. కేటీఆర్ చేసినవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు దాటిన రేవంత్ రెడ్డి చేసిందేమిటి అన్నారు.గత ప్రభుత్వం చేసిన అభివృద్ధికి పట్టం కట్టాలి అని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చేసిన పార్టీని గుర్తించి మరింత అభివృద్ధి కోరుకోవాలని అంటే మున్సిపాలిటీని చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వందే అన్నారు. అభివృద్ధికిపట్టం కట్టాలి అన్నారు.భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థులను కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్ మహాశయులకు



విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,వరంగల్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సాంబారి సమ్మా రావు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతంరెడ్డి, భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భూపాలపల్లి ఓటర్ మహాశయులు పాల్గొన్నారు.

## చండూరులో కాంగ్రెస్ సమరభేరి

**- బిఆర్ఎస్ అవినీతి అడ్డా, బిజెపి విభజన రాజకీయాల క్రీడ**

**- చేయి' గుర్తుతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ**

చండూర్, ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

చండూరు మున్సిపాలిటీలో వార్డుల ఉధృత స్థాయిలో ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన బిఆర్ఎస్ కుటుంబ పాలనను, బిజెపి ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ప్రసంగం చేశారు. అబద్దాల బిఆర్ఎస్ బిజెపి రెండింటినీ బంగాళాఖాతంలో పిలుపు. ధరణి వారి ధనదాహం బిఆర్ఎస్ పై రాజగోపాల్ రెడ్డి, విమర్శించారు. పదేళ్ల కాలంలో నీళ్లు ఫామ్ హౌస్ కు, నిధులు కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్లాయి. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఆకాంక్షలను కాలరాసి, కేవలం ఒక్క కుటుంబం మాత్రమే లబ్ధి పొందింది. ధరణి పోర్టల్ సామాన్య రైతులకు శాపంగా మారింది. " ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. బిజెపి బిఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు ముఖాలు బిజెపి ఎమ్మెల్యే వైఖరిని తప్పుబడుతూ, ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ పడుతున్నట్లు ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి. బిఆర్ఎస్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ధరల పెరుగుదలతో సామాన్యుడి నడ్డి విరుస్తూ, మతం పేరుతో రాజకీయాలు చేయడం బిజెపి నైజమని



దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు భరోసా, సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని స్పష్టం చేశారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ముందుకు సాగాలి చండూర్ మున్సిపల్ కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి అభివృద్ధికి బాట వేయాలి. ఈ ప్రచారంలో వార్డుల అభ్యర్థులు స్థానిక డాక్టర్ కోడి శ్రీనివాసులు, కోడిగిరి బాబు, వెంకన్న, నాయకులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## ప్రతి ఆడబిడ్డ పెళ్లి కానుకగా 5116-/రూపాయలు



**- వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ ఖాజా షరీఫ్**

కోదాడ ; ఫిబ్రవరి 09(తెలంగాణ పత్రిక)

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం భారీ ఎత్తున 27వ వార్డు నందు బిఆర్ఎస్ పార్టీ ప్రచార ర్యాలీని వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ ఖాజా షరీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని వార్డులో ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ. వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా వార్డు అభివృద్ధికై మీ అందరి మధ్యలో ఉంటూ పిలవగానే నేనున్నానంటూ



మంచి మనస్తత్వం ఉన్న వ్యక్తి అయినటువంటి మహమ్మద్ ఖాజా షరీఫ్ ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు ను కారు గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి మాట్లాడుతూ. వార్డులో ప్రతి ఆడబిడ్డ కళ్యాణ కానుకగా 5116-/ రూపాయలు కానుకగా ఇవ్వనున్నారు. అలాగే వార్డులో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన కొత్త కాలువ ఏర్పాటు, రోడ్డు మరువత్తులు మరియు సిసి రోడ్ల నిర్మాణం, పాత వీధి దీపాల మరువత్తులు కొత్త వీధి దీపాల ఏర్పాటు, ఎల్లప్పుడు వార్డు ప్రజలం దరికీ అందుబాటులో మీతో ఉంటానన్నారు.ఈ ఒక్కసారి నన్ను నమ్మి వార్డు అభివృద్ధికై ఆశీర్వదించి మీ అమూల్యమైన కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ ఖాజా షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు నాయకులు పెద్దలు తదితరులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్ల పై అధికారుల ముమ్మర తనిఖీ

**- అధికారులకు ఘన స్వాగతం పలికిన ఆలయ ఈవో, చైర్మన్**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 09 తెలంగాణ పత్రిక

బీరంగూడలోని శ్రీ భ్రమరాంబా సమేత శ్రీ మల్లికార్జున స్వామి మహాశివరాత్రి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లను సోమవారం ఉన్నతాధికారుల బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ఆలయానికి విచ్చేసిన ట్రాఫిక్ ఎస్పీ, డీఎస్పీ, అమీన్‌పూర్ ఎంఆర్వో వెంకటేష్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సీఐలను ఆలయ ఈవో శశిధర్ గుప్తా, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతించారు. అనంతరం అధికారులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం జాతర ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయక కమిషనర్ చంద్రశేఖర్ జాతర ఏర్పాట్ల పనులను పర్యవేక్షించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ ఎస్పీ, డీఎస్పీ పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలను పరిశీలించారు. ఎంఆర్వో వెంకటేష్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ పారిశుధ్య పనులు, మంచినీటి సదుపాయాలు, క్యూ లైన్ల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. జాతర సందర్భంగా



భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆలయ ఈవో శశిధర్ గుప్తా, చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు అధికారులు, ఆలయ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, జీహెచ్ఎంసీ సిబ్బంది, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# ఈవ్యర్థాల నియంత్రణలో యువత పాత్ర కీలకం

**- TASK రిసోర్స్ పర్సన్ ఎస్హేమంత్**

సంగారెడ్డి ఫిబ్రవరి 09(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎ), సంగారెడ్డి లో తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాలు మరియు జ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్యర్థాల నిర్వహణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ మరియు కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా TASK రిసోర్స్ పర్సన్ ఎస్. హేమంత్ మాట్లాడుతూ, వినియోగంలోకి వచ్చిన మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను నిర్లక్ష్యంగా పారవేయడం వల్ల తీవ్ర ఆరోగ్య మరియు పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈవ్యర్థాలలోని విషప దార్థాలు నేల, నీరు, గాలిని కాలుష్యం చేసి మానవ ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు.ఈవ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీసైకిల్ చేయడం ఎంతో అవసరమని ఆయన వివరించారు. ప్రతి విద్యార్థి ఈవ్యర్థాల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి, బాధ్యతాయుత వినియోగదారులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. ప్రవీణ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ అవసరమని అన్నారు. ఈవ్యర్థాల నియంత్రణలో యువత చైతన్యవంతమైన పాత్ర పోషిస్తే భవిష్యత్



తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు TSKC కన్వీనర్ డా. సుచిత్రా సింగ్, మెంటర్ ఎన్.వి. రమణ, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా.కరుణలను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు బాటలో స్వతంత్ర అభ్యర్థి గంప లిఖిత

**- ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలో..**

**- మామ రాజేశ్వర్ గౌడ్ సహకారంతో 26 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి లిఖిత రామకృష్ణ గౌడ్**

నర్సంపేట ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికలలో 26 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి లిఖిత రామకృష్ణ గౌడ్ గెలుపు బాటలో ముందున్నారు. నర్సంపేట పట్టణ లిక్కర్ వ్యాపారవేత్త, వరంగల్ జిల్లా గ్రంధాల సంస్థ మాజీ డైరెక్టర్, గంప రాజేశ్వర్ గౌడ్ చిన్న కోడలు గత వారం రోజులుగా సాగుతున్న స్వతంత్ర అభ్యర్థి విద్యావంతురాలు లిఖిత ఎన్నికల ప్రచారం అవార్డులో ప్రజలకు, యువతకు ఎంతో పూర్తిదాయకం కానున్నది. తన మామ రాజేశ్వర్ గౌడ్ సహకారంతో ప్రజా సేవే లక్ష్యంగా ఎన్నికల బరిలో దిగిన గంప లిఖిత ప్రచారంలో దూసుకుపోయారు. వార్డు ప్రజలతో మమేకమై ఆప్యాయంగా పలకరిస్తూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. స్థానిక వార్డు యువత,ప్రజలతో కలిసి, గడప గడప ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి గంప లిఖిత రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ 26వ వార్డు ప్రజల సహకారంతో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగానని తెలిపారు. గతంలో మా కుటుంబం నుండి నా తోటికోడలు గంప సునీత స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది.. వార్డు అభివృద్ధికి పూజిస్తాయిలో పనిచేశామని అన్నారు. అదే స్ఫూర్తితో నర్సంపేట పట్టణంలో ఉన్న అన్ని వార్డులలో 26వ వార్డును ఉత్తమ వార్డుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న




మున్సిపాలిటీ నిదుల నుండి సంక్షేమ ఫలాలు తెచ్చి పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని లిఖిత రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు. వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ కంప రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను వార్డు ప్రజలకు అందిస్తామని తెలిపారు. సేవా భావంతో ఉన్న తన కుటుంబం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయగా కౌన్సిలర్ ఆకాశమిచ్చారని అదే స్ఫూర్తితో మా చిన్న కోడలు లిఖిత రామకృష్ణ గౌడ్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా గంప రాజేశ్వర్ గౌడ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో తాజా మాజీ కౌన్సిలర్ కంప సునీత, వార్డు ఎన్నికల ఇన్చార్జి యువకులు, మహిళా యూత్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# సినిమా, నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు

**- ఆసక్తిగల అభ్యర్థులు ఫిబ్రవరి 20 లోపు దరఖాస్తు సమర్పించాలి**

**- 3 నెలల పాటు ఉచిత నైపుణ్య శిక్షణ**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి,ఫిబ్రవరి 09 ( తెలంగాణ పత్రిక)

సినిమా,నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 3 నెలల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, డిజిటల్ డిజైన్ & సోషల్ మీడియా మేనేజ్మెంట్, కన్స్ట్రక్షన్ సేఫ్టీ, మెకానికల్, కన్స్ట్రక్షన్ ఎలక్ట్రిషన్ ఎన్విరాన్మెంటల్, సర్వేయర్, సూపర్వైజర్, మెకానికల్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫినిషింగ్ స్కూల్ ప్రోగ్రాం వివిధ కోర్సులలో నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సినిమా కోర్సుకు 10వ తరగతి, నిర్మాణరంగ కోర్సులకు డిప్లమా,ఐటిఐ, బీటెక్ ఉత్తీర్ణత ఉండాలని, హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కోర్సు పట్ల ఆసక్తి గలవారు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 225 లో గల జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో సంబంధిత ధృవ



పత్రాలతో తమ పేర్లు ఫిబ్రవరి 20 లోపు నమోదు చేసుకోవాలని , ఇతర వివరాలకు 9963313318,9000294176 నెంబర్ల నందు సంప్రదించాలని ఆ కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బోధన్ పట్టణంలో.శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో ఈనెల 11.నుంచి 16. వరకు మహాశివరాత్రి ఉత్సవాలు..




తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి 9.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివ మందిర్లో మహా శివరాత్రి జాతర ఉత్సవాలు స్వామి గుడిలో శానిటేషన్ వాటర్ సప్లై విధిదీ పాల గురించి మున్సిపల్ కమిషనర్ గారిని కలిసి లేఖలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి వారిని విచ్చేసి సహాయ సహకారం అందించవలసిందిగా కోరడమైనది ఈ మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు పోలీసులు భారీ బందోబస్తు గురించి ఏసీపీ. విద్యుత్ సరఫరా గురించి ఏ ఈ. డి.ఈ గార్లను ఫైర్ డిపార్ట్మెంట్ వారిని కలిసి తగు సూచనలు సలహాలు ఇవ్వమని శివరాత్రి వేడుకలకు సహకరించవలసిందిగా కోరుతూ ఆహ్వాన పత్రిక అందించడమైనది బోధన్. ఏసీపీ శ్రీనివాస్ మరియు ఈ. కార్యక్రమంలో ఈవో రాములు అర్చకులు గణేష్ శర్మ మహేష్ పాఠక్ సుధాకర్.

## రాష్ట్ర స్థాయి అబాకస్‌లో ప్రతిభ కనబరిచిన గ్లోబల్ అభ్యాస్ స్కూల్ విద్యార్థిని




లక్ష్మణ్ చందా రిపోర్టర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9

నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండలంలోని రాచపూర్ గ్రామంలో గల గ్లోబల్ అభ్యాస్ స్కూల్ లో 3వ తరగతి చదువుతున్న విద్యార్థిని బి శ్రీ హర్షిని ఆదివారం రాష్ట్ర స్థాయిలో విశ్వమ్ ఎడ్యుకేట్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన అబాకాస్ విజువలైజేషన్ పరీక్ష లో ప్రతిభ కనబరిచి రైజింగ్ స్టార్ అవార్డు సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సాయన్న, సార్ మాట్లాడుతూ మా పాఠశాల నుండి జిల్లాస్థాయిలో అదేవిధంగా రాష్ట్రస్థాయిలో అవార్డు తీసుకొచ్చినందుకు మా స్కూల్ విద్యార్థిని శ్రీ హర్షిని అవార్డు పొందినందుకు మాకు అదేవిధంగా తల్లిదండ్రులకు గర్వ కారణంగా ఉందని ఆయన ఉన్నారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్,గణిత ఉపాధ్యాయుడు భీంరావ్, అబాకస్ ఉపాధ్యాయులు సుకన్య విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# పిఆర్ టియు వ్యవస్థాపకులు సామాల యాదగిరి విగ్రహా ఆవిష్కరణ

**- పాల్గొన్న టీచర్స్ ఎమ్మెల్సీ సిపాల్ రెడ్డి**



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9

ప్రోగ్రెసివ్ రికగ్నిషన్ టీచర్స్ యూనియన్ (పిఆర్ టియు) 55 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రోజున పిఆర్ టియు వ్యవస్థాపకులు సామల యాదగిరి విగ్రహాన్ని టీచర్స్ ఎమ్మెల్సీ సిపాల్ రెడ్డి ఆవిష్కరించారు అనంతరం యాదగిరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈసందర్భంగా సిపాల్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్ టియు సంఘం ఏర్పడిన నుండి ఉపాధ్యాయుల యొక్క సమస్యల్ని తనదైన శైలి లొ పరిష్కరిస్తు తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సంఘం పిఆర్టియు సంఘం అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎమ్మెల్సీ సిపాల్ రెడ్డి శివసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాజీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి వెంకట్ రెడ్డి గుండు లక్ష్మణ్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా

**- తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్**



చందూరు ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

చందూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బీఆర్ఎస్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో భారీ ర్యాలీతో పర్యటించారు. పి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ను ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చందూరు. మున్సిపాలిటీలో కనబడుతున్న అభివృద్ధి అంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినదేనని ఆయన స్పష్టం చేశారు. . ప్రజలు అభివృద్ధి వైపు నిలబడాలని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ గెలిపించాలని కోరారు. ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు ఓటర్లను అభ్యర్థిస్తూ.. తమను గెలిపిస్తే వార్డులను అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తామని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డుల వారీగా బీఆర్ఎస్ కౌన్సిలర్స్ అలాగే, ఈ కార్యక్రమంలో రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలి:

**- ఐటిడిఎ పీఓ యువరాజ్ మార్మాట్**

నిర్మల్ మండల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషకాహారం అందించాల్సిందిగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువ రాజ్ మార్మాట్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దస్తురాబాద్, కడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కడెం (బాలూరు) గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, భోజన ఏర్పాట్ల పై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించి భోజన నాణ్యత, సమయపాలన పై ప్రశ్నించారు. వండిన ఆహారాన్ని పరిశీలించి కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు. కడెం ఆశ్రమ పాఠశాలలో 170 మంది విద్యార్థుల్లో 115 మంది మాత్రమే హాజరై ఉండగా, హాజరు నమోదు తప్పుడు విధంగా చేయడంపై వార్డెన్‌ను హెచ్చరించారు. దస్తురాబాద్ పాఠశాలలో పల్స్ యాప్ అప్‌డేట్ చేయకపోవడం, నెట్‌వర్క్ కారణాలు చూపడం,తక్కువ మోతాదులో భోజనం అందించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పల్స్ యాప్ పనితీరుపై సమీక్షించి, సమస్యలు ఉంటే వెంటనే తెలియ జేయాలని సూచించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించేందుకు వసతి గృహాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు సిబ్బంది తమ విధుల పై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ మండల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి తమ బాధ్యతలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనబోయే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియలో ప్రతి ఓటు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎటువంటి సందేహాలు వచ్చినా పై అధికారులను సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. అలాగే సంబంధిత ఫారములను పకడ్బందీగా పూరించి, మొత్తం ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిధుల గుట్టు తెల్చేదెప్పుడు - నాగులగావ్ పంచాయతీలో చర్యలేవి

**- ఏడాది గడిచినా అందని అతీగతీ.. విచారణ అధికారి నివేదిక బుట్టదాఖలు!**

కామారెడ్డి, ఫిబ్రవరి 09 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి )

చట్టాలు కేవలం సామాన్యులకేనా? ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారులకు, ప్రజాప్రతి నిధులకు అవి వర్తించవా? జుక్కల్ మండలంలోని నాగులగావ్ గ్రామ పంచాయతీ నిధుల గోల్‌మాల్ వ్యవహారం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. అవినీతి జరిగిందని విచారణలో తేలినా, ఏడాదవుతున్నా చర్యలు తీసుకోకపోవడం వెనుక అసలు మర్మమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**విచారణ తేల్చినా.. చర్యలు శూన్యం!**


గ్రామ పంచాయతీ నిధులు పక్కదారి పట్టాయని, అభివృద్ధి పనుల్లో అక్రమాలు జరిగాయని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ ఆధ్వర్యంలో ఏడాది క్రితమే ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదు పై స్పందించిన జిల్లా యంత్రాంగం విచారణకు ఆదేశించింది. విచారణ అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిధుల దుర్వినియోగం జరిగిన మాట వాస్తవమేనని నిర్ధారిస్తూ నివేదిక కూడా సమర్పించినట్లు తెలుస్తోంది. అయితే, ఆ నివేదిక సమర్పించి నెలలు గడుస్తున్నా, దోషులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఎవరిని కాపాడాలని ఈ జాప్యం లేక జిల్లా అధికారులు కుమ్మక్కయ్యారా అనే అనుమానం కలుగుతుంది.

**తెర వెనుక చక్రం తిప్పుతున్నది ఎవరు?**

అవినీతిని గుర్తించిన తర్వాత కూడా ఫైళ్లు కదలకపోవడం వెనుక ఒక ప్రభావవంతమైన అధికారి అండదండలు ఉన్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దోషులను కాపాడేందుకు జిల్లా స్థాయిలో చక్రం తిప్పుతున్న ఆ అధికారి ఎవరు? రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు మౌనం వహిస్తున్నారా? లేక ఈ అవినీతి భాగోతంలో ఇంకా పెద్ద తలకాయల హస్తం ఉందా?

**సామాన్యుడి సొమ్ము.. అధికారుల నిర్లక్ష్యం**

ప్రజలు కట్టిన పన్నుల రూపంలో వచ్చే నిధులు అలాగే కేంద్ర నిధులు గ్రామాల అభివృద్ధికి వినియోగించాల్సింది పోయి, కొందరి జేబుల్లోకి వెళు తుంటే జిల్లా యంత్రాంగం ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని గ్రామస్థులు మండిపడు తున్నారు. విచారణలు కేవలం కంటితుడుపు చర్యల కేనా అని నిలదీస్తున్నారు. "ప్రజాస్వామ్యంలో పారదర్శకత ఎక్కడ ఉంది? ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా, విచారణలో నిజం తేలినా చర్యలు తీసుకోకపోవడంఅధికారుల అసమర్థతకు నిదర్శనం. " అని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ ప్రతినిధులు ఆరోపిస్తున్నారు చిత్తశుద్ధి ఉంటే వెంటనే అవినీతి పరుల పైన చర్యలు తీసుకొని నిధులు రికవరీ చేయాలి అని కోరారు.




**జిల్లా కలెక్టర్ స్పందిస్తారా?**

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, నాగులగావ్ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ నివేదికను బయటపెట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పంచాయతీ రాజ్ కమీషనర్ కి పూర్తి నివేదిక అందించడానికి సిద్ధమవుతున్నారు.

# ఈ నెల 11న ములుగు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సెలవు

**- ములుగు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**- ములుగు మున్సిపాలిటీ ఎన్నికలలో 100 శాతం పోలింగ్ లక్ష్యం.**

ఏటూరునాగారం, ఐటిడిఏ (ములుగు) ఫిబ్రవరి 09 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ములుగు మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు గాను ఈనెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున స్థానిక సెలవు గా ప్రకటిస్తూ ములుగు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం కలెక్టర్ కు కల్పించబడిన అధికారాల మేరకు ములుగు మునిసిపాలిటిలో పోలింగ్ జరిగే ఈ నెల 11వ తేదీన ప్రభుత్వ, సంస్థల ఉద్యోగులకు, సాధారణ సెలవు, ఎన్నికల ప్రాంతంలో ఉన్న షాపులు సంస్థలు ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే ప్రభుత్వ భవనాలు విద్యాసంస్థల భవనాలకు ఈనెల 10వ తేదీన (మంగళవారం) పోలింగ్ కు ముందు రోజు, 11వ తేదీన (బుధవారం) పోలింగ్ రోజు, 13వ తేదీ (శుక్రవారం ) ఓట్ల లెక్కింపు తేదీల్లో సెలవును ప్రకటించినట్లు పేర్కొన్నారు. అందుకు తగు



చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కావున ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# 50 కోట్ల రూపాయలతో సుల్తానాబాద్ మున్సిపల్‌కు నూతన శోభ



**- 4 కోట్ల రూపాయలతో నూతన బస్టాండు నిర్మాణం**
**- నాలుగు కోట్లతో నూతన ఐబి నిర్మాణానికి కృషి**
**- నియోజకవర్గంలో నీళ్లు పారించినట్లు నిధులను పారిస్తా**
**- అంబేద్కర్ కాంసా విగ్రహం సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తా**
**- 65 లక్షల రూపాయలతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాం**
**- సెంటర్ లైటింగ్ తో మున్సిపల్ ను అద్భుత పట్టణంగా తీర్చి దిద్దుతా**
**- గత పాలకులు తరలించిన కార్యాలయాలను తిరిగి తెచ్చా**
**- 15 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించండి**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 09 ( తెలంగాణ పత్రిక )

మున్సిపల్ ను మరో 50 కోట్లాది రూపాయలతో అద్భుత నగరంగా తీర్చిదిదెందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం చివరి రోజు మున్సిపల్ పరిధిలోని 15 వార్డు ల అభ్యర్థులతో కలిసి మున్సిపాలిటీలో పూసాల ఆరెపల్లి నుండి భారీ బైక్ ర్యాలీ ని అన్ని వార్డుల మీదుగా నిర్వహించారు. అనంతరం స్థానిక తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి15 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిత్యంతో పెద్దపల్లి నియోజకవర్గంలో నీళు పారినట్లు నిధులను పారించానని 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నారని అన్నారు. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతం నుంచి అన్ని కార్యాలను తరలించకపోయినా అసమర్ధ పాలనను సాగించిన పార్టీ అని అన్నారు. గత పాలకులు ప్రజలకు చేసింది శూన్యమని పెద్దపల్లి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారని సుల్తానాబాద్ మండలం పై సమితి తల్లి ప్రేమను చూపారని పేర్కొన్నారు. తాను అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజల కోరిక మేరకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నానని సుల్తానాబాద్ లో నాలుగు కోట్లతో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. సుల్తానాబాద్ చెరువు తోపాటు కుంటాలను బతుకమ్మ ఘాటుగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు.



చెరువును అద్భుతంగా మలచి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రజలు సాయంత్రం వేళల్లో ఉల్లాసంగా గడిపే విధంగా అద్భుతంగా నగరంగా మారుస్తామని అన్నారు. అభివృద్ధినిరంతర ప్రక్రియగా ముందుకు సాగుతామని . సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని . ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని రెండు సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని 15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును ఎనిమిది కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని ఐబి పాత భవనాన్ని కూల్చివేసి 4 కోట్లతో నూతన భవనాన్ని నిర్మాణం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టేపల్లి క్రాసింగ్ వరకు 7 కోట్ల 50 లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. చిరు వ్యాపారులకు 65 లక్షల రూపాయలతో నూతన షెటర్ల నిర్మాణం చేపట్టి అందించామన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన అంబేద్కర్ కాంసా విగ్రహం. తన సొంత ఖర్చులు 8 లక్షలు అయినా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద నూతన ఐలాండ్ నిర్మాణం చేపడతానని అలాగే మజీద్ చౌరస్తా నుండి గట్టేపల్లి చౌరస్తా వరకు డబుల్ రోడ్డు నిర్మాణం సెంటర్ లైటింగ్ నిర్మాణం చేపడతానని తెలిపారు. ముఖ్యమంత్రి తో తనకున్న సాహిత్యం ద్వారా డైనింగ్ టేబుల్ పై కూర్చుని సంతకం చేపించి మరీ నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డ్ కౌన్సిలర్ల ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పాత భవనాలను తొలగించి నూతన భవనాల నిర్మాణం చేపట్టి మైదానాన్ని అద్భుతంగా మలచి వర్షపు నీరును బయటికి వెళ్లేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఉగాది అనంతరం శ్రీరాంపూర్ చౌరస్తా పూర్తిగా వెలుగులతో అద్భుతంగా మలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, ఆయిల రమేష్, శ్రీగిరి శ్రీనివాస్, 15 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల తోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అవార్డులు ప్రధానం

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9.

బోధన్ కమ్మ సంఘంలో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320డీ నిజామాబాద్ వారు నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు సినీ యాక్టర్ మానవ కోటేశ్వరరావు విచ్చేసి బోధన్‌లో శ్రీవేదజనని రీజియన్ 4 సమ్మేళనంలో సేవా కార్యక్రమాల అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ ,బోధన్ డివిజన్లలో లయన్స్ క్లబ్ కార్యక్రమలలో మొదటి స్థానంలో బీర్కూర్ క్లబ్ ఎంపిక కావడం పట్ల అధ్యక్షులు సితాలే రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. భిర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 2025 సం : జూలై 1వ తేది నుండి 2026 ఫిబ్రవరి 8వ తేది వరకు మొత్తం 182 కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. బీర్కూర్ క్లబ్ బహుమతులు ప్రభంజనం భీర్కూర్ క్లబ్ 18 అవార్డ్స్ రావడం జరిగిందన్నారు.18 అవార్డులో ప్రథమ బహుమతిగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ అధ్యక్షులు సితలె రమేష్‌కు అందజేశారు. ఎక్సలెంట్ ప్రేసిడెంట్ అవార్డు, ఎక్సలెంట్ లయన్స్ క్లబ్ భీర్కూర్ అవార్డు, బెస్ట్ జోన్ చైర్మన్ అవార్డు, ఎక్సలెంట్ బ్యానర్ ప్రజంటేషన్ అవార్డు, బెస్ట్ సెక్రటరి రవీందర్ జెట్టి అవార్డు, బెస్ట్ ట్రెజరరీ మేకల గాలయ్య అవార్డు, బెస్ట్ డీసీ అవార్డు మేకల విఠల్,కిషోర్ ప్రభు దాస్,హరిగె శ్రీనివాస్. అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ అధినేత డాక్టర్ బాబు




రావు (హైదరాబాద్)బోధన్ లయన్స్ క్లబ్ హాస్పిటల్ లయన్స్ బసవేశ్వర రావు రీజియన్ చైర్మన్ పావులూరి వెంకటేశ్వరావు భీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలె రమేష్,సెక్రటరి జెట్టి రవీందర్, ట్రీజరర్ మేకల గాలయ్య ,జోన్ చైర్మన్ కొట్టురీ సంతోష్ ,సీనియర్ లయన్స్ హరిగే శ్రీనివాస్ ఎండిఓ ద్రోనవల్లి అశోక్, అప్పారావు (లయన్స్ క్లబ్ చైర్మన్), కందకూర్తి సంతోష్,సాయి కృష్ణా,కార్తీక్ పటేల్,. బస్వంత్ పటేల్,కిరణ్, సుధాకర్ రెడ్డి, భూషణం సుధం శ్రవణ్ మరియు విజయసాయి విద్యాసంస్థలు డైరెక్టర్ చక్రవర్తి విద్య వికాస్ విద్యాసంస్థలు డైరెక్టర్ శ్రీనివాస్ ఇంధుర్ మోడల్ స్కూల్ డెరైక్టర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలి

**– ఐటిడిఎ పీఓ యువరాజ్ మార్మాట్**

నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషకాహారం అందించాల్సిందిగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దస్తురాబాద్, కడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కడెం (బాలూరు) గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, భోజన ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించి భోజన నాణ్యత, సమయ పాలనపై ప్రశ్నించారు. వండిన ఆహారాన్ని పరిశీలించి కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు. కడెం ఆశ్రమ పాఠశాలలో 170 మంది విద్యార్థుల్లో 115 మంది మాత్రమే హాజరై ఉండగా, హాజరు నమోదు తప్పుడు విధంగా చేయడంపై వార్డెన్‌ను హెచ్చరించారు. దస్తురాబాద్ పాఠశాలలో పల్స్ యాప్ అప్‌డేట్ చేయక పోవడం, నెట్‌వర్క్ కారణాలు చూపడం, తక్కువ మోతాదులో భోజనం అందించడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పల్స్ యాప్ పనితీరుపై సమీక్షించి, సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని ఉపాధ్యా



యులకు ఆదేశించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించేందుకు వసతి గృహాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సర్పంచ్‌కు అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత

**– పౌష్టికాహార నాణ్యత, పంపిణీ తనిఖీకి సర్పంచ్ ఛైర్మన్‌గా 11 మంది సభ్యులతో కమిటీ**

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఫిబ్రవరి 09)

తెలంగాణలోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించింది. ఇక పై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగా గాడితప్పింది. చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువు దీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్ఎం, స్కూల్ సైన్స్ టీచర్,ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు,



బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ కమిటీ ప్రధాన విధి.

# కారు గుర్తుకే ఓటు వేయాలి పటోళ్ల అంజలి దుర్గారెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని పీఎన్ఆర్ టౌన్షిప్ 13వ వార్డు కౌన్సిలర్‌గా డీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పటోళ్ల అంజలి దుర్గారెడ్డికి తమ అమూల్యమైన ఓటు వేయాలని నాయకులు ప్రజలను కోరారు. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ 13వ వార్డులో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పటోళ్ల అంజలి దుర్గారెడ్డి ముందంజలో కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్య, దేవాలయాల పరిసరాల్లో పారిశుధ్య లోపాలు, అండర్ డ్రైనేజీ సమస్యలను ప్రస్తావించారు. ప్రజలు తనను గెలిపిస్తే ఈ సమస్యలన్నింటినీ ప్రాధాన్యతగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరుతూ, ప్రజల మద్దతుతో విజయం సాధిస్తామనే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్



నాయకులు పటోళ్ల దుర్గారెడ్డి, గాదె నాగరాజు (కాలనీ అధ్యక్షుడు), పవన్, గోపాల్, విక్రమ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 9, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అండగా నిలిచారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా యలమర్తి రమాదేవి భర్త కోటేశ్వరరావు రేకుల షెడ్డుకు మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం నాడు ఘటనా స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కష్టాలను తెలుసుకొని తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అదేవిధంగా, నివాసం పూర్తిగా నష్టపోయిన నేపథ్యంలో త్వరలోనే బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నింటినీ బాధిత కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ప్రజల పక్షాన నిలిచిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మానవతా దృక్పథాన్ని స్థానికులు ప్రశంసించారు.

## అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తాటి

**– బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గడప గడపకు ప్రచారం చేసిన తాటి వెంకటేశ్వర్లు**



అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 9, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన బి ఆర్ ఎస్ పార్టీ 3వ,15వ, వార్డు అభ్యర్థిలు విజయార్థశీ అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ,ముమ్మరంగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ 3వ వార్డ్ ప్రకాష్ రావు, 19వ వార్డ్ నర్లపాటి శ్రీనివాసరావును భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని. అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ తో సాధ్యమని, మున్సిపాలిటీ పురోభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కట్రం స్వామి దొర , అంకిత మల్లికార్జునరావు, జూపల్లి రమణరావు, జూపల్లి పద్మజ నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

## ప్రజల పక్షాన నిలిచేది తెలంగాణ పత్రిక.

**– ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్.**




ఏటూరునాగారం, తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

పేద ప్రజల పక్షాన నిలిచి సమాజంలో జరిగే అన్యాయాన్ని వెతికి తీసేది తెలంగాణ పత్రిక అని ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సై రాజుకుమార్ అన్నారు. ములుగు జిల్లా తెలంగాణ పత్రిక స్టాపర్ శివలింగం ప్రసాద్ స్థానిక సిఐ,ఎస్సై లతో కలిసి సోమవారం రోజున తెలంగాణ పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. పోలీస్ అధికారులు మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని మీడియా పరంగా తెలుసుకోవడం అనేది అద్భుతమైన ప్రక్రియ అని అన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**– బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 9

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

తెలంగాణ పత్రిక
తెలుగు దిన పత్రిక



## అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బురిగారి శోభ కృష్ణా రెడ్డి గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు పాల్గొని పార్టీ శ్రేణులకు ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేదల పక్షాన నిలిచిందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, రాజు, చిన్ని, రఘువేందర్ రెడ్డి, సమరసింహ రెడ్డి, సాయి మనోజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ప్రకటించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## పోలింగ్ రోజున పబ్లిక్ హాలిడే

– ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, తెలంగాణ పత్రిక



జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ముందు రోజు (ఈ నెల 10 వ తేదీన మంగళ వారం) అలాగే పోలింగ్ రోజున (ఈ నెల 11 వ తేదీన బుధవారం) సెలవులు ప్రకటించినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజు జిల్లాలోని విద్యా సంస్థలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలకు స్థానిక సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థల ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ రోజున ఈ నెల 11వ తేదీన సెలవు వర్తిస్తుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

## ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ సిపిఐ(ఎం) అభ్యర్థులనే గెలిపించండి - ఎమ్మెల్యే జారె




అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 9, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ (ఎం) పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మరియు సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతి వార్డును సందర్శించిన ఎమ్మెల్యే ఆయా వార్డుల ప్రధాన సెంటర్లలో కార్నర్ మీటింగులు నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పేదల సంక్షేమ పథకాలు మధ్యతరగతి కుటుంబాలకు అందు తున్న లబ్ధి గురించి వివరించారు. తాను చేసిన అభివృద్ధి పనులు మాటల కంటే పనుల రూపంలోనే ప్రజలకు కనిపించాలని తన ఆకాంక్షగా తెలిపారు ఆర్భాటాలు గొప్పలకు తాను దూరమని ప్రజల నమ్మకమే తనకు బలమని పేర్కొన్నారు అలాగే ప్రతిపక్షాలు చేసే అర్థరహిత విమర్శలకు కృంగిపోవడం గానీ అనవసరమైన ప్రశంసలకు పొంగిపోవడం గానీ తన స్వభావం కాదని స్పష్టం చేశారు. అశ్వారావుపేట భవిష్యత్తు అభివృద్ధి కోసం ప్రజాస్వామ్య శక్తులను బలపరచాలని ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ సిపిఐ(ఎం) అభ్యర్థుల ను గెలిపించడమే సరైన నిర్ణయం అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కోటగిరిలో ఉచిత వైద్య శిబిరం

– తోట లక్ష్మీబాయి 13వ వర్ధంతి సందర్భంగా...

ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక




నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని గ్రామ చావిడి ఆవరణలో తోట లక్ష్మీబాయి 13వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ బర్ల మదుకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోట శ్రీకాంత్ మాట్లాడుతూ.. కీర్తిశేషులు తోట లక్ష్మీబాయి తల్లి స్వర్గస్తురాలై నేటితో 13 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ఉండాలని అమ్మ అనేదని అమ్మగారి మాటలు నిజం చేస్తూ నేటి రోజున గ్రామ ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్దేశంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆస్తులు ముఖ్యం కాదు ఆరోగ్యం ముఖ్యం అని అమ్మ ఎల్లప్పుడూ అనే మాటలను ఈ కార్యక్రమం ద్వారా అమ్మ మాటలు నిజం చేశానని ఆయన భావోద్వేగంతో తెలిపారు. అనంతరం డాక్టర్ ప్రణయ్ మాట్లాడుతూ... మెడికవర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మంది పేద ప్రజలకు బిపి. షుగరు, ఈసీజీ, థైరాయిడ్, వెయిట్, ఆర్ బి సి, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్, మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ సహకార సంఘ మాజీ అధ్యక్షులు కూచి సిద్దు బిజెపి మాజీ మండల అధ్యక్షులు కాపుగాండ్ల శ్రీనివాస్ బీర్కూర్ సంతోష్ తోట సాయిలు కూచి శ్రీనివాస్, కూచి సుభాష్ మొతి పేట రాజయ్య, కోయగూరు సాయిలు, ఎల్లుట్ల పోతయ్య,గర్దాస్ గంగాధర్, నరేష్ యాదవ్, గాండ్ల వీరేశం, హాస్పిటల్ సిబ్బంది అశ్విని, మోహన్, రవి, బాన్స్ వాడ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోట శ్రీకాంత్ గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

– గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 21 ఫిర్యాదులు స్వీకరణ
– జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, తెలంగాణ పత్రిక



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ఆర్థిక అవగాహన పెంపొందించాలి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

– ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ల ఆవిష్కరణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, తెలంగాణ పత్రిక



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆద్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారం సంద ర్భంగా రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) సభ్యుల సమక్షంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారాన్ని అమలు చేస్తుందని వివరించారు. ఈ నెల 09 వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేవైసీ - సురక్షిత బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగు అనే థీమ్‌తో పాటించాలని ప్రతిపాదించారని తెలిపారు. నో యువర్ కస్టమర్ (కేవైసీ), సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీ (సీకేవైసీ,కేవైసీ సంబంధిత మోసాలు మనీ మ్యూలింగ్‌కు వ్యతిరేకంగా జాగ్రత్తలతో సహా, ఖాతా క్రమశిక్షణను పాటించడం, ప్రజలలో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) సమన్వయంతో జిల్లాస్థాయిలో అనేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.ఆర్బీఐ, బ్యాంకులు ఎప్పుడూ మెయిల్‌లు, ఎస్ఎంఎస్ లు పంపదు లేదా బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు మొదలైన వ్యక్తిగత సమాచారాన్ని అడిగే కాల్‌లు చేయదని స్పష్టం చేశారు. వివిధ సోషల్ మీడియాల ద్వారా మొబైల్ ఫోన్లకు వచ్చే ఆఫర్లు, లింకులు, ఫోన్లకు స్పందించ వద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ పాలనలోనే ప్రజలు చల్లంగా ఉండే

– కాంగ్రెస్ సర్కారు లో నీటి కష్టాలు కన్నీటి బాధలు గ్రామాలను ముంచేత్తుతున్నాయు
– మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

రామాయంపేట ఫిబ్రవరి 09 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు భారీ రోడ్ షో అనంతరం మెదక్ చౌరస్తా వద్ద సభ నిర్వహించారు.బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ శ్రేణులు ప్రజలు హరీష్ రావు గారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సస్యశ్యామలంగా, పాడిపంటలతో సుభిక్షంగా ప్రజలు చల్లగా ఉండేవారని రేవంత్ సర్కారు నీటి కష్టాలు కన్నీటి బాధలు గ్రామాలను ముంచేత్తుతున్నాయని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.ఈ ఎన్నికలు ఓ ఎమ్మెల్యే కోసం,ఎమ్మెల్సీ కోసం మంత్రుల కోసం కాదని మీ భవిష్యత్తు మీ ప్రజా పాలన కోసం జరిగే ఎన్నికలని ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రజలు నిలవాలని గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చిందో ఈ ప్రభుత్వం హామీలను ఎలా మరిచిందో ఒక్కసారి గ్రహించాలన్నారు.రేవంత్ రెడ్డిని చూస్తుంటే ఒక సామెత గుర్తొస్తుంది బొగ్గును పాలతో కడిగితే తెలుపు రాదు అలాగే రేవంత్ రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీకి పోయిన ఆయన బుద్ధి మారలేదు భాష మారలేదు.రేవంత్ రెడ్డి పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తానని ఏకంగా ఏడుపాయల అమ్మవారి మీద మెదక్ చర్చి ఏసుప్రభు మీద ఒట్టేసి దేవుళ్లను అటు ప్రజలను మోసం చేశాడు.రామయంపేట అభివృద్ధి జరిగింది కేసీఆర్ హయాంలోనే రామయంపేటకు డిగ్రీ కాలేజీ ఇచ్చింది కేసీఆర్ కాదా ఆర్డిఓ ఆఫీస్ తెచ్చింది కేసీఆర్ కాదా కెసిఆర్ ఉన్నప్పుడు ఆటో డ్రైవర్ కు చెప్పిన యూరియా బస్తాలు ఇంటికి వచ్చేవి కానీ రేవంత్ రెడ్డి వచ్చాక యూరియా దొరకడమే గగనమైంది. రామయంపేటకు గుండా గిరి చేసే వాళ్ళు కావాలా ప్రజలకు చెక్ చేసిన నాయకులు కావాలా ఆలోచించండి.కావున బీఆర్ఎస్ కౌన్సిలర్లను గెలిపించుకొని మున్సిపల్ పీఠం బీఆర్ఎస్ కు దక్కాలని ఆయన పిలుపునిచ్చారు. ఇతర ప్రాంతాలకు ఎన్నికల ప్రచారానికి వెళితే వృద్ధులు కేసీఆర్ ఉన్నప్పుడు పింఛన్ వచ్చేదనిఇప్పుడు సమయానికి పింఛన్ రాక ఇబ్బందులు పడుతున్నామని వారి బాధను వెళ్లబడుచుకున్నారని చెప్పారు.ఎన్నికలకు ముందు కల్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తానన్న సీఎం ఇచ్చాడా అని ప్రశ్నించారు.ప్రశ్నిస్తే ఇష్టానుసారంగా రాష్ట్ర సీఎం మాట్లాడడం హీనమైన చర్య అని పేర్కొన్నారు. వృద్ధుల కడుపు నింపిన నాయకుడు కేసీఆర్ అన్నారు. కరోనా కష్టకాలంలో15 కిలోల బియ్యాన్ని నిరుపేదలకు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వచ్చాక ప్రభుత్వ పథకాలు అన్ని బంద్ అయ్యాయని ఆయన పేర్కొన్నా రు. ఉచిత బస్సు సౌకర్యం అని చెప్పి పురుషులకు డబుల్ రేటు పెంచాడన్నారు. రామాయంపేటలో కారుపై ఓట్లు గుద్దుథె జూబ్లీహిల్స్ లో రేవంత్ రెడ్డి గువ్వ పగలాలన్నారు. నేటికీ కొత్త పింఛన్లు ఇవ్వని పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వనిదన్నారు .ప్రజలు ఒక్కసారి ఆలోచన చేసి కారు గుర్తుపై ఓటు వేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,జిల్లా నాయకుడు కంట తిరుపతిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, సుప్రభాతారావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిస్పెన్సరీలో ఆకస్మిక తనిఖీ చేసిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9

సోమవారం న కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ డిస్పెన్సరీ ని సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైద్య పరీక్షల కొరకు వచ్చిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులను డిస్పెన్సరీ నందు కల్పించుచున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే డిస్పెన్సరీ మెడికల్ సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఏం. పరశురాములు ని రుద్రంపూర్ డిస్పెన్సరీలో అత్యవసరకు వైద్య సేవలు కల్పించుటకు కావాల్సిన సదుపాయాలను ఏమేమి అవసరమున్నయో అడిగి వాటిని త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నటకు సంబంధిత అధికారుల ను ఆదేశిస్తానని తెలియజేసి డిస్పెన్సరీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ల్యాబ్ పరికరాలను పరీక్షించడం జరిగింది. అలాగే ఫిజియోథెరపీ యూనిట్ ను పరిశీలించి త్వరలోనే ఫిజియోథెరపీ యూనిట్ పూర్తి చేసి వాటి సేవలు త్వరలోనే అందుబాటుకు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ రాజ్ కుమార్‌తో పాటు ఏం పరశురాములు మెడికల్ సూపర్డెంట్



రుద్రంపూర్ డిస్పెన్సరీ డిస్పెన్సరీలో పనిచేస్తున్న మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్దేశించిన 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి

– జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి ఫిబ్రవరి 09 ( తెలంగాణ పత్రిక)

ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 11 సాయంత్రం 5 గంటలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగుస్తుందని, ఫిబ్రవరి 9 సాయంత్రం ఐదు గంటల నుంచి సైలెంట్ పీరియడ్ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సైలెన్స్ పీరియడ్ అమలు అవుతుందన్నారు. సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలు లేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజీ లు పంపడం నిషేధించామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# 24వ వార్డులో రాపెల్లి శ్రీధర్ గెలుపు కాయం చెన్నమనేనీ దీప

– నిజాయితీ కలిగిన వ్యక్తిని గెలిపించండి: దీప

వేములవాడ, ఫిబ్రవరి,09, తెలంగాణ పత్రిక.

వేములవాడ మున్సిపల్ ఎన్నికల పోరులో 24వ వార్డు రాజకీయం ఆసక్తికరంగా మారింది. బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న రాపల్లి శ్రీధర్ అనూహ్యంగా గెలుపు దిశగా ప్రయాణిస్తున్నారు బిజెపి వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ దీప వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ ఓటర్ల స్పందన రాపెల్లి శ్రీధర్ గెలుపు పక్కగా కనిపిస్తుంది అన్నారు .ప్రచారంలో భాగంగా దీప మాట్లాడుతూ.. వేములవాడ అభివృద్ధికి బిజెపి కౌన్సిలర్లను గెలిపియాలని పిలుపునిచ్చారు అదే విధంగా 24వ వార్డు మహిళలందరూ శివ దీక్షలో ఉండి మీ దీవెనల కోసం మీ వార్డుకు వచ్చిన రాపల్లి శ్రీధర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శ్రీధర్ మొండి పట్టుదల గలవాడని, ఏదైనా పని కావాలంటే పట్టుబట్టి సాధించే కార్యశీలి అని కొనియాడారు.శ్రీధర్‌కు ఒక్క అవకాశం కల్పిస్తే వార్డు ప్రజలకు మెరుగైన మినరల్ వాటర్ సేవలు అందిస్తారని, మీలో ఒక్కడిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తారని



హామీ ఇచ్చారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దే సత్తా ఆయనకు ఉందని, గతంలోఆయన చేసిన సేవలు అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం





సంగారెడ్డిఫిబ్రవరి 09(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సీఎం కప్-2025 జిల్లా స్థాయి క్రీడా పోటీలను సోమవారం సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడలు, సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలను గ్రామస్థాయి నుంచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి, మండలస్థాయి మరియు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ జిల్లాస్థాయి పోటీలు నేడు మరియు రేపు మొత్తం రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ స్థాయిలలో ప్రతిభ చాటిన క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలకు హాజరయ్యారని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు అఖిలేష్ రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభను చాటి సంగారెడ్డి జిల్లాను మొదటి స్థానంలో నిలిపి సంగారెడ్డి జెండా ఎగురవేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, బాస్కెట్బాల్, హ్యాండ్బాల్, కరాటే, వుషు కిక్ బాక్సింగ్, ఫుట్బాల్, ట్రెస్లింగ్, జూడో, బాక్సింగ్ నందు క్రీడాకారులకు క్రీడలు నిర్వహించడం జరిగిందనీ ,ఈ క్రీడలలో 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ క్రీడలలో మొదటి , రెండవ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.జి.యఫ్. సెక్రెటరి శ్రీనివాస్ , టి.ఎన్.జి.ఓ మరియు అథ్లెటిక్ సెక్రెటరీ జావిద్ అలీ , హ్యాండ్బాల్ సెక్రెటరి విజయ్ , స్విమ్మింగ్ సెక్రెటరి శశ్వంత్ , బాల్ బ్యాడ్మింటన్ విజయ్ బాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 2 వ వార్డు అభివృద్ధి చేసి చూపిస్తా ఒక్కసారి ఆశీర్వదించండి.

– రెండవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి రాయపూడి కాటమరాజు

కోదాడ :ఫిబ్రవరి 09( తెలంగాణ పత్రిక)



కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో 2వ వార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆశీర్వదించి గెలిపించాలని కాంగ్రెస్ టిడిపి బలపర్చిన సిపిఐ అభ్యర్థి రాయపూడి కాటమరాజు అన్నారు. సోమవారం గడపగడపకు విస్తృతస్థాయి ప్రచారం బైకు ర్యాలీ నిర్వహిదారు. అనంతరం ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండిని ఓట్లను అభ్యర్థించారు. అనంతరం కాటమరాజు మాట్లాడుతూ అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా ఇస్తున్నాని అన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సిపిఐ నాయకులు బతినేని హనుమంతరావు ల సహకారంతో వార్డులోని ప్రధాన సమస్యలు తాగునీరు, విద్యుత్, వార్డు పరిశుభ్రత, డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణ పనులు, పనులు చేపట్టి పట్టణంలోని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు కార్య కర్తలు ఓటింగ్ పూర్తి అయ్యే వరకు విశ్రమించకుండా పార్టీ గెలుపు కు సైనికుల పని చేయాలన్నారు. ఇంటింట ప్రచార సమయంలో మాకు సహకరిస్తున్న ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు నాయకులకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దలు అభిమానులు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు శ్రీధర్ గుప్త ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ క్యాంప్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

బీరప్ప గడ్డ డివిజన్ బిజెపి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో ఆల్ఫా డెంటల్ వారిచే ఉచిత దంత పరీక్షలు మందులు పంపిణీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆదిలక్ష్మి అంజి రెడ్డి గ్రానైట్ శీనన్న రామారావు లక్ష్మణ చారి పాండురంగయ్య మోహన్ బిక్షపతి ప్రసాద్ గురువయ్య రామయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్‌కుమార్, జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ కథనం పై గార్ల చెరువులో అధికారుల సంయుక్త విచారణ




మాడుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 9:(తెలంగాణ పత్రిక):-




మాడ్గులపల్లి మండలం చెరువుపల్లి గ్రామ శివారు గార్ల చెరువులో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయంటూ ప్రతిక శీర్షికలో వచ్చిన కథనంపై స్పందించిన తహసీల్దార్ సాగునీటి శాఖ సహాయ ఇంజనీర్ ఏఈ పాండు, రెవిన్యూ పరిశీలకుడు గిర్దావర్, గ్రామ పాలనాధికారి జీపీఓ మరియు భూసర్వేయర్ లు సంఘటితంగా సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలన, విచారణ మరియు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 507 చెరువు శిఖం భూమి మొత్తం విస్తీర్ణం 252.05 గుంటలు, సర్వే నంబర్ 477 బంచరాయి భూమి మొత్తం విస్తీర్ణం 97.07 గుంటలుగా నిర్ధారించబడినట్లు అధికారులు తెలిపారు. చెరువు శిఖం భూమికి సంబంధించి పూర్తి ట్యాంక్ స్థాయి ఎఫ్‌టీఎల్ దిమ్మలు, నీటిలో మునిగి ఉండడం వలన ఆక్రమణలు ఏవీ లేవని స్పష్టం చేశారు. అలాగే 477 బంచరాయి భూమిలో కూడా అధిక భాగం నీటితో మునిగి ఉన్నట్లు వెల్లడించారు. సర్వే నంబర్ 507 చెరువు భూమిలో ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. వేసవి కాలంలో సాగునీటి శాఖ మరియు రెవిన్యూ శాఖలు సంయుక్తంగా మరొకసారి సమగ్ర సర్వే నిర్వహిస్తామని తహసీల్దార్ గారు తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి



చిలుకూరు ఫిబ్రవరి 09: ( తెలంగాణ పత్రిక )

సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సోమవారం మండల విద్య వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి మాగి గురవయ్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశంలో మండల తహసిల్దార్ రెమిడీల ధ్రువ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గిరిబాబు వారు పాల్గొని మాట్లాడుతూ, మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో చిలుకూరు మండలాన్ని ఉత్తీర్ణత శాతంలో జిల్లాలో టాపర్ గా నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు, ప్రతి విద్యార్థి 70 శాతం మార్కులతో 100% విద్యార్థులు విజయం సాధించేలా ప్రాణాలికలు తయారు చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయులు ఏ కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, శివకుమారి, హనుమంత రావు, గౌసిద్దీన్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

## గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో సోమవారం రోజున ఉదయం 8:30 గంటలకు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చంద్రు గూడెంలో ఎస్జిటి ఉపాధ్యాయుడుగా విధులు నిర్వర్తిస్తున్న, బిజ్జ సంపత్ కుమార్ 42 సంవత్సరాలు గల అతను, తన స్వగ్రామం మట్వాడ నుండి పాఠశాలకు బయలుదేరి వెళుతున్న క్రమంలో, అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో, ఒక్కసారిగా కుప్పకూలిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతనికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ఉపాధ్యాయుడు బిజ్జ సంపత్ కుమార్ మృతితో పాఠశాలలో విద్యార్థులతో పాటుగా, ఉపాధ్యాయులలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రిపోర్టర్స్ పైన వివక్షత చూపుతున్న మండల ఎంపీడీఓ చిన్న రెడ్డి

చేగుంట మండల్ (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి. 9



చేగుంట మండల ఎంపీడీఓ చిన్న రెడ్డి,చిన్న మీడియా రీపోట్టర్ లకు ఎలాంటి మిట్టింగ్‌లకు సమాచారం ఇవ్వకుండా,సీనియార్ రిపోర్టర్స్ కు మాత్రమే సమాచారం ఇవ్వడం, వారి పైన ఎందుకో అంత మమకారం అనేది వారు చెప్పాలి,ఈ రోజు జరిగిన మండల సర్పంచ్ లతో మీటింగ్ ఉన్న విషయం కేవలం సీనియిర్ లకే సమాచారం ఇచ్చి వేరే మీడియ వ్యక్తులకు ఎలాంటి సమాచారం లేకుండా వారి మీటింగ్ ముగించుకున్న వైనం చేగుంట ఎంపీడీఓ చూపించారు, ఉన్నత స్థాయిలో ఉన్న వక్తులకే విలేకరులు కనిపించకుంటే ఇక సమస్యలకు ఎలా కనిపిస్తాము అని చేగుంట విలేకరులు ఆగ్రహం వ్యక్తం చేసారు మీరు చేసే తప్పులను కప్పి పెట్టె వారే మీకు ముఖ్యం కావచ్చు కానీ మాకు అందరు సమానులే అని వెల్లడించారు ఇక నైనా మీ వైఖరిని మారుకోవాలని వ్యక్తం చేసారు.

## గూడూరులో కేటీఆర్ సందడి

- వినోద్ కు షాప్ పెట్టిస్తా
- అభిమానులతో సెల్ఫీలు దిగిన కేటీఆర్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార పర్వంలో పాల్గొనేందుకు బయలుదేరిన, మాజీ మంత్రి కేటీఆర్‌కు గూడూరు మండల కేంద్రంలో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలో గూడూరులోని టిల్లు టీ హోటల్ వద్ద కేటీఆర్ తన వాహనాన్ని ఆపి, ఒక సామాన్యుడిలా హోటల్‌లోకి వెళ్లిన ఆయన, అక్కడ వేడి వేడి చాయ్ తాగుతూ కాసేపు సేదదీరారు. హోటల్ యజమానిని, అక్కడ ఉన్న స్థానికులను పలకరిస్తూ.... యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్‌ను అంత దగ్గరగా చూసిన స్థానికులు, ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఎంతో ఉత్సాహంగా వారందరితో ముచ్చటించిన కేటీఆర్, అనంతరం మహబూబాబాద్ కు బయలుదేరారు. అందులో భాగంగానే తీగలవేణి గ్రామానికి చెందిన దారావత్ వినోద్ (మరుగుజ్జు) 30 సంవత్సరాల యువకునికి, జీవనోపాధికి రెండు లక్షల రూపాయలతో షాప్ పెట్టిస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా

- చందాలు.. దందాలు చేస్తే.. కింద పడుద్ది జాగ్రత్త!
- కారుకూతలు కూస్తే బొక్కలోకి పంపడం ఖాయం

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సభలో మంత్రి పొంగులేటి 'స్ట్రాంగ్ వార్నింగ్' ఏదులాపురం :"రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. దందాలకు కాలం చెల్లింది. ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు. అధికారం లేని మీరు అభివృద్ధి ఎలా చేస్తారు? రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు. ఏప్రిల్‌లో ఇందిరమ్మ' ఇళ్లు.వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోనే కోదాడ అభివృద్ధి సాధ్యం చైర్పర్సన్ తిరుపతమ్మ

- రెండవ వార్డు స్వతంత్ర అభ్యర్థి నీ విరమింపజేసిన.
- చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ

కోదాడ, ఫిబ్రవరి 09(తెలంగాణ పత్రిక)



కోదాడ నియోజకవర్గమ్ అన్ని విధులుగా అభివృద్ధి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధిఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు సోమవారం కోదాడ మున్సిపల్ పరిధి రెండో వార్డులో పుట్ట బంతి తిరుపతిరావు స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం నిర్వహిస్తున్నాడు. స్వతంత్ర అభ్యర్థి తిరుపతరావును పిలిచి కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నియమించిన వ్యక్తికి సపోర్టుగా ఉండి ప్రచారం నిర్వహించాలని స్థానిక నాయకులు ముస్తఫా కోఆర్డినేటర్లతో కలిసి స్వతంత్ర అభ్యర్థికి నచ్చజెప్పి ప్రచారాన్ని విరమింప చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి రాయపూడి కాటంరాజు తిరుపతిరావు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు కాంగ్రెస్ పార్టీ 35 వార్డులలో నిలబడిన అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు 1100 వందల కోట్ల రూపాయలతో కోదాడలో అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు చేపడుతున్నారని విద్య వైద్యం డ్రైనేజ్ తాగునీరు సాగునీరు సిసి రోడ్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు అన్నారు అవినీతి పాలన లేకుండా ప్రజలకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని సన్న బియ్యం రేషన్ కార్డ్ ఉచిత విద్యుత్ ఉచిత బస్సు రుణమాఫీ 500 రూపాయలకే గ్యాస్ ఉద్యోగకాశాలు సంక్షేమ కార్యక్రమాలు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు పట్టణ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బత్తినేని హనుమంతరావు,షేక్ నిజాం, బానోత్ బాబు నాయక్, కిన్నెర నాగయ్య వేపూరి సుధీర్, షేక్ ముస్తఫా, ఎలుగూరి నాగరాజు విజయ రామారావు అలవాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి9



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గాను మైక్రో అబ్జర్వర్లు, ఆర్‌వోలు, ఏఆర్‌వోలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ల కు ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, చిన్న తప్పిదానికైనా అవకాశం లేకుండా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా, సమర్థవంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కౌంటింగ్ సిబ్బందిపై ఉందని తెలిపారు.అలాగే ఓట్ల లెక్కింపు సమయంలో పూర్తి నిష్పక్షపాతత్వం, పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ,తమ విధులను నిబద్ధతతో, బాధ్యతా యుతంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణ సందర్భంగా ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి కౌంటింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 35వ వార్డులో భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ ప్రచారం.

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ : ఫిబ్రవరి 09(తెలంగాణ పత్రిక)



మున్సిపల్ ఎన్నికల 35 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బత్తుల మల్లీశ్వరి ఉపేందర్ కి మద్దతుగా నిర్వహించిన భారీ ఎత్తున ప్రచార ర్యాలీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గోన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బత్తుల ఉపేందర్ చాలా కష్టపడి పైకి వచ్చినవాడని, అలాగే ఉన్నత విద్యావంతుడిగా ఈ ప్రాంత సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిని, అలాంటి వ్యక్తి అభ్యర్థిగా ఉంటే మీకు నిత్యం అందుబాటులో ఉంటూ అన్నివిధాలుగా వుంటాడని రానున్న ఎన్నికల్లో మల్లీశ్వరి ఉపేందర్ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్దలు మహిళలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ఎస్ఏ క్యాలెండర్ ఆవిష్కరణ మున్సిపల్ కమిషనర్

- నేటి యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలి
- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అఘస్త్యన్

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



జిల్లా అధికారులు తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ (టీఎస్ఎస్ఏ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అఘస్త్యన్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు సంయుక్తంగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అఘస్త్యన్ మాట్లాడుతూ, నేటి యువత సామాజిక స్పృహతో మెలిగి దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యార్థులు చదువులో నిరంతరం రాణిస్తూ ఉన్నత విద్యను అభ్యసించి మంచి అవకాశాలు అందుకోవాలని సూచించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి టీఎస్ఎస్ఏ చేస్తున్న ఉద్యమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా, సంక్షేమ పథకాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు మాట్లాడుతూ, విద్యార్థి సంఘాలు సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతంగా పనిచేయడం శుభపరిణామమని తెలిపారు. దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ విద్యార్థుల హక్కుల పరిరక్షణ, వసతి గృహాల అభివృద్ధి, విద్యా సౌకర్యాల మెరుగుదల కోసం టీఎస్ఎస్ఏ చేపడుతున్న కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.టీఎస్ఎస్ఏ క్యాలెండర్ విద్యార్థి ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలవడంతో పాటు, రానున్న కాలంలో చేపట్టబోయే రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలకు దిశానిర్దేశం చేస్తుందని టీఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం తెలిపారు. విద్యార్థుల ఫీజుల సమస్యలు, వసతి గృహాల మౌలిక వసతులు, హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మి, మైనింగ్ డైరెక్టర్ సాయినాథ్, రమేష్, తిరుమలరావు, శ్రీనివాస్, టీఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం,వరద సాయి తదితరులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణలో భాగస్వాములయ్యారు.

# కె.వై.సి. మీ బ్యాంక్ ఖాతాను సురక్షితంగా ఉంచండి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9




మీ మొదటి అడుగు అనే ఇతివృత్తం తో, భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఫిబ్రవరి 9 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా, ప్రతి బ్యాంక్ శాఖ తమ పరిధిలోని ఒక గ్రామంలో అవగాహన శిబిరం నిర్వహించి, ప్రజలకు కె . వై. సి. (మీ కస్టమర్ గురించి తెలుసుకోండి ) గురించి అవగాహన కల్పించాలని రిజర్వ్ బ్యాంక్ ఆదేశించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని బ్యాంక్ శాఖలు అవగాహన శిబిరాలు నిర్వహించి, కె. వై. సి. కి అవసరం అయిన డాక్యుమెంట్లు, అవి బ్యాంక్ ఖాతా కు అనుసంధానం చేయడం వల్ల కలిగే లాభాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. బ్యాంక్ శాఖ లేదా వినియోగ దారుల సేవా కేంద్రం ను సందర్శించిన ప్రతి కస్టమర్ ఖాతా కె. వై. సి. పరిశీలించి తగిన డాక్యుమెంట్లు సమర్పించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పుడు ఒక బ్యాంక్ లో కె.వై.సి అప్డేట్ చేయడం ద్వారా మిగిలిన అన్ని బ్యాంకులలో కె. వై.సి. అప్డేట్ చేసే వ్యవస్థ సి.కె.వై.సి. అందుబాటులోకి వచ్చింది. ఈ విధానం లో 14 అంకెల సి.కె.వై.సి. నంబర్ జారీ చేస్తారు. ఈ నంబర్ మిగిలిన అన్ని బ్యాంకులలో ఉన్న మీ ఖాతాకు అనుసంధానం చేయడం ద్వారా మీ కె.వై.సి. అప్డేట్ అవుతుంది. తిరిగి అన్ని డాక్యుమెంట్లు సమర్పించే అవసరం లేదు. 7799022129 కి కస్టమర్ రిజిస్టర్డ్ మొబైల్ నుండి మిస్డ్ కాల్ చేయడం ద్వారా తన సి . కె.వై.సి. నంబర్ సులభంగా తెలుసుకోవచ్చు. కె. వై. సి. పేరుతో ఫోన్ ద్వారా, ఆన్లైన్ లింకుల ద్వారా జరుగుతున్న మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఇతరులు మీ ఖాతాని ఉపయోగించే అవకాశం ఇవ్వవద్దు అని, వారు చేసే మోసపూరిత లావాదేవీలకు మీరే బాధ్యులుగా ఉంటారని తెలియచేస్తున్నారు. అలా చేస్తే మీరు మనీ మ్యూల్ గా పరిగణించబడి చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని తెలియచేస్తున్నారు. మీ బ్యాంక్ ఖాతా కు సంబంధించిన వివరాలు, ఓ. టి. పి, ఏ. టి. యం. పిన్ నంబర్, నెట్ బ్యాంకింగ్ పాస్వర్డ్ ఎవరికీ తెలియని వ్వద్దు. తెలియని లింకులు నొక్కొద్దు - మోసగాళ్ళకు చిక్కొద్దు అంటూ ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారు.

# భూపాలపల్లి జిల్లాను అతివేగంగా అభివృద్ధి చేస్తా

- భూపాలపల్లి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం...
- భూపాలపల్లి శాసనసభ్యులు
- గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక:



జిల్లాను అతివేగంగ అభివృద్ధి చేసి చూపిస్తా భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ భూపాలపల్లిని అన్ని విధాలుగ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. భూపాలపల్లి నుండి గూడెపాడు వరకు నాలుగు లైన్ల రోడ్డు మంజూరు చేశామన్నారు.భూపాలపల్లి బాంబుల గడ్డ నుండి గాంధీనగర్ వరకు బైపాస్ రోడ్డు నిర్వహించేందుకు టెండర్ల ను త్వరలోనే పిలుస్తామన్నారు. భూపాలపల్లి లో నీటి ఎద్దడి లేకుండాహెడ్ఓవర్ ట్యాంక్‌ల నిర్మాణం చేపడతాం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. మున్సిపాలిటీలో 30 వార్డు కౌన్సిలర్లు ఉండగా 25 కాంగ్రెస్ అభ్యర్థుల కేటాయించడం జరిగింది. మిత్రపక్షాలైన సిపిఐ నాలుగు కౌన్సిలర్లను ఇవ్వడం జరిగింది అన్నారు. సిపిఎం ఒక కౌన్సిలర్ ఇచ్చామన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి. కాంగ్రెస్ పార్టీ 25 వార్డు కౌన్సిలర్ల చేతి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సిపిఐ వార్డు కౌన్సిలర్ల అభ్యర్థుల కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సిపిఎం అభ్యర్థి గుర్తు సుత్తే కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లిలో జరిగిన కార్నర్ మీటింగు లో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సభాముఖంగా ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, బట్టు కరుణాకర్, కాంగ్రెస్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు దేవన్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎంకౌన్సిల్ అభ్యర్థులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఓటర్లు పాల్గొన్నారు.

## 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ సహాయ పోలింగ్ అధికారులు మూడవ రాయడమైజేషన్ ప్రక్రియ నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక:



11వ తేదీన జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా ర్యాన్డమైజేషన్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తూ సిబ్బందిని కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అలాగే ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఎన్నికల సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధుల పై పూర్తి అవగాహనతో, సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బంది

- జిల్లా ఎన్నికల అధికారి, కే.హైమవతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09 (తెలంగాణ పత్రిక):



ఈ నెల 11 న జరుగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కే. హైమవతి తెలిపారు. సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం సమక్షంలో జిల్లాలో ఎన్నికలు జరగనున్న చేర్యాల, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల ఎన్నికల పోలింగ్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ మరియు అదర్ పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆన్లైన్ లో కేటాయించారు. చేర్యాల మున్సిపాలిటీకి 147 మంది సిబ్బందిని, హుస్నాబాద్ మున్సిపాలిటీకి 240 మంది సిబ్బందిని, దుబ్బాక మున్సిపాలిటీకి 246మంది సిబ్బందిని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సి పాలిటీకి 436 మంది సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిఆర్డీఓ జయదేవ్ ఆర్యా, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది. ఎలక్షన్ విభాగం అధికారులు, ఈడియం ఆనంద్ మరియు టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాచారం హెచ్ఎంటి నగర్ సమస్థాయిలో అభివృద్ధి

- కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

నాచారం డివిజన్లో 4 కోట్ల 66 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా నాచారం డివిజన్ హెచ్ఎంటి నగర్ డివిజన్లో సమానంగా అభివృద్ధి చేయనున్నట్లు కార్పొరేటర్ తెలియజేశారు ఈ సందర్భంగా హెచ్ఎంటి నగర్ లో 70 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అనంతరం హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారితో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును 30 కోట్ల రూపాయలతో సుందరీ కరుణించనునట్టు తెలియజేయడం జరిగింది. తద్వారా నాచారంలో దోమల సమస్యకు శాశ్వత పరిష్కారం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారుఈ కార్యక్రమంలో ఏ ఈ సూరజ్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ నాచారంలోని వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులు బారాస నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల ప్రచార భారీ ర్యాలీలో మరియు కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నా మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్



జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 9(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహిర్ పట్టణంలోని మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు భారీ బైక్ ర్యాలీతో ప్రారంభమై 16 వార్డుల అభ్యర్థులకు మద్దతుగా బీదర్ బేస్ వద్ద నిర్వహించిన రోడ్ షోలో పాల్గొనడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డా ఏ చంద్ర శేఖర్ మాట్లాడుతూ 10 ఏండ్ల బి.ఆర్.స్ పాలనలో కోహిర్ పట్టణం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు ఎ బస్తీకి కి వెళ్లినా ఆ ప్రాంత ప్రజల బాధలు వర్ణనాతీతం ఒక్కరు కూడా వారి పాలనలో వారిని పట్టించుకున్నా పాపాన పోలేదు. అందుకని మీకు మాట ఇస్తున్నాం మన పార్టీ ప్రకటించిన 16 వార్డు సభ్యులను మీరు ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధిని మీ ముందుకు తీసుకువచ్చి గెలిచిన సభ్యులతో పని చెప్పించే బాధ్యత నాది అందుకని రాష్ట్రంలో ప్రజా పాలన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమా పథకాలు అమలుఅవుతున్నాయి ఈ అభివృద్ధి పరంపర ఇలాగే కొనసాగలంటే అధికార పార్టీకి ఓటు వేసి కోహిర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఓటర్లను కోరడం జరిగింది కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శంషీర్ ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసియోద్దీన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ 16 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కోహిర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రారంభమైన అఖండ హరినామ సప్తహం



ముధోల్:09ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ శ్రీ పశుప తినాధ్ ఆలయంలో సోమవారం అఖండ హరినామ సప్తహం కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా శ్రీ పశు పతి నాథ్ ఆలయ ఆవరణలో విట్టల రుక్మా బాయి, జ్ఞానేశ్వరి, తుకారం మహారాజ్ లకు ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా మాధవ్ మహారాజ్ బోర్గడే ఆధ్వర్యంలో జ్ఞానేశ్వరిపారాయణం, గథభజన నిర్వహిం చారు. అనంతరం దిండి కార్యక్రమంలో మహిళల చే మంగళ హారతులతో శివాలయం నుండి హనుమాన్, శ్రీ మహాలక్ష్మి ఆల యాల్లో భ జన దిండులచే ప్రత్యేక పూజలను చేశారు. అఖండ హరినా మ సప్తహంలో ప్రతిరోజు ప్రత్యేక కీర్తన కార్యక్రమాలు ఉంటాయని గ్రామ వీడిసి అధ్యక్షులు వరగంటి విట్టల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు తాలూక అధ్యక్షులు రోళ్ల రమేష్, వీడిసీ ఉపాధ్యక్షులు పల్లె నాగేష్, కోశాధికారి వెంకటేష్, సభ్యులు దశరథ్, భూమన్న, పోతన్న, మాధవరావు, భజన దిండులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లి జాతర మహోత్సవానికి తొలి ఆహ్వాన పత్రిక అందజేత



అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 9, తెలంగాణ పత్రిక

అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈ నెల 14నుంచి 16వరకు జరగనున్న జాతర మహోత్సవానికి సంబంధించిన మొట్టమొదటి ఆహ్వాన పత్రికను అశ్వారావుపేట శాసన సభ్యులు శ్రీ జారె ఆదినారాయణ కి ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు మరియు ఆలయ కార్యనిర్వాహక అధికారి రమణ మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జాతర మహోత్సవం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఆలయ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. జాతర నిర్వహణకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. అన్నపురెడ్డిపల్లి ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన ఈ జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పలువురు కోరారు.

## 17వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా... నూకల కవిత



మిర్యాలగూడ ప్రతినిది//ఫిబ్రవరి 9:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని 17 వ వార్డులో నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపియాలని రాష్ట్ర కాంగ్రేస్ నాయకులు స్కైలాబ్ నాయక్ కోరారు. సోమవారం వార్డులో ప్రచారం నిర్వహించారు. ఉద్యోగ జీవితంలో మరెంతో సర్వీస్ ఉన్నపటికీ ఉద్యోగం ఉంటే మా కుటుంబాన్ని మాత్రమే ఉపయోగపడుతానని, ప్రజా జీవితంలో ఉంటే పేద ప్రజలకు మరెంతో సేవ చేసే భాగ్యం ఉంటుందని ఉద్యోగాన్ని రాజీనామా చేసి వచ్చారని, వారిని గెలిపించాలని కోరారు. ప్రకాశ్ నగర్ లో చక్రపాణిని కూడా ఆశీర్వదించాలని, హౌసింగ్ బోర్డ్ లో జవహర్ నాయక్ ను కూడా మీ బిడ్డగా చూడాలని ఓటర్లను కోరారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి18 రకాల గుర్తింపు కార్డులు తప్పనిసరి

- జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక:

మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరి అనిజిల్లా ఎన్నికల అధికారి రాహుల్శర్మ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 11 తేదీన జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు ఇవి: ఓటర్ గుర్తింపు కార్డు ఆధార్ కార్డు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ కుల ధృవీకరణ పత్రాలు, భారతీయ పాస్పోర్టు ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, రేషన్ కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్, స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డు, ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్పీఆర్ స్మార్ట్ కార్డు, పై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ కోరారు.

## గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న 25వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాడెం సునీత శాంతి కుమార్

నర్సంపేట ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 25వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాడెం సునీత- శాంతి కుమార్ గెలిపి లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. ఈ ప్రచారంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని సునీత గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించి సునీత -శాంతి కుమార్ ని గెలిపించవలసిందిగా వార్డు ప్రజలను కోరిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అధికారం, అహంకారం తో విర్రవీగుతున్నా వారికి ఈ ఎన్నికలలో బుద్ధిచెప్పాలి..అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు..ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే కొద్ది మంది బ్రోకర్లను పెట్టీ ప్రజలపై గుండాఇజం, రౌడీయిజం చేయిస్తున్నాడు...కొద్ది మంది బ్రోకర్లు,రౌడీలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను బెదిరిస్తున్నారు వారికి ఇదే నా చివరి హెచ్చరిక..మళ్ళీ అధికారంలోకి వచ్చేది మేమే వారికి వడ్డీతో సాహా చెల్లిస్తాం..ఎన్నికల ముందు రోడ్లను వేస్తున్నారు రెండు సంవత్సరాలుగా నిధులు ఉన్న రోడ్లు డ్రైనేజీలు ఎందుకు వేయలేదు..దొంతి మాధవరెడ్డి కాంట్రాక్టర్గా నాణ్యత లేని నాసిరకం పనులు చేస్తున్నాడు,అధికారులు జైలుకు వెళ్లడం ఖాయం..నర్సంపేట మున్సిపాలిటీ ప్రజల భవిష్యత్తు బాగుండాలి



అంటే బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..దొంగల చేతిలో మునిసి పాలిటీని పెట్టకూడదు అని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను... ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ యూత్ కన్వీనర్ సానబోయిన రాజ్ కుమార్, మొండెం విద్యాసాగర్, బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ముదిరాజ్ సంఘం భవనం శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

- రూపాయలు అరవై రెండు లక్షలతో ఉప్పల్ ముదిరాజు సంఘం అదన భవనం నిర్మాణం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్ భరత్ నగర్లో ముదిరాజ్ సంఘం అదనపు భవనం శంకుస్థాపన చేసిన. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఇతర అన్ని రంగాలలోనూ రాణించాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ముదిరాజులు అభివృద్ధికి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు ముదిరాజ్ సంఘం కోసం ఏదైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్రెడ్డి తెలిపారు సీఎం రేవంత్రెడ్డి సైతం బీసీలకు పెద్ద పీట వేస్తున్నట్టుగా చెప్పారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగ అంజయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షులుమంద చంద్రశేఖర్ ముదిరాజ్ జనరల్ సెక్రెటరీ తలారి వినయ్ కుమార్ ముదిరాజ్ ట్రెజరర్ ఈగ శేఖర్ ముదిరాజ్ రంగుల సెక్రెటరీ ఈగ బాబు ముదిరాజ్ బోరంపేట రాము ముదిరాజ్ జాయింట్ సెక్రెటరీ తీగ దయాకర్ ముదిరాజ్ సాంస్కృతిక కార్యదర్శి కావాలి రాము ముదిరాజ్ కమిటీ సభ్యులుపిట్టల సాయిలు ముదిరాజు కరుణాకర్ ముదిరాజ్ తీగ హనుమంతు ముదిరాజ్ సలహాదారులు బోరంపేట రమేష్ ముదిరాజ్ ,ఈగ



ఈశ్వరయ్య ముదిరాజ్ , తలారి వెంకటేష్ ముదిరాజ్ , కొక్కొండ జగన్ ముదిరాజ్ ,ముదిరాజ్ సభ్యులు తలారి దానయ్య ముదిరాజ్ ,వెంకటేష్ ముదిరాజు తలారి నర్సింగ్ రావు బోరంపేట రవి ముదిరాజ్ ,మహంకాళి రాజు ముదిరాజ్, తలారి జాంగిర్ ముదిరాజ్ , ఈగ శ్రీనివాస్ ముదిరాజ్ , తలారి వెంకటేష్ ముదిరాజ్ , ఈగ లక్ష్మణ్ ముదిరాజ్ , తలారి విజయ్ ముదిరాజ్ , కస్తూరి లక్ష్మణ్ ముదిరాజ్ , కావాలి హరి ముదిరాజ్ ,మామిండ్ల బాలరాజు ముదిరాజ్ , అరటికాయల మల్లేష్ ముదిరాజ్ కాయల చందు ముదిరాజ్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- పురవీధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు
- జగిత్యాల డిఎస్పి రఘు చందర్

ఫిబ్రవరి 09 తెలంగాణ పత్రిక జగిత్యాల జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా పదో వార్డులో బుధవారం జరిగే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సోమవారం రోజున ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ ఉద్దేశం ఏంటంటే ఓటర్లలో నమ్మకాన్ని నిర్భయంగా ఓటు వేయడానికి నిష్పక్షపాతంగా ఓటు వేయడానికి సానుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు వేసామని ప్రజలు ఎలాంటిప్రలోభాలకు లొంగకుండా నిర్భయం గా వచ్చి ఓటు వేయాలని ప్రజలకు ఓటర్లకు భరోసా కలిగించడానికి మీ భద్రత మా బాధ్యత అనే నినాదంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని. మున్సిపాలిటీలో కొన్ని సమస్యాత్మకంగా ఉన్న వార్డుల ను గుర్తించి రూరల్ సీఐ సుధాకర్ 8 మంది. ఎస్ఐల ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్, క్యూ ఆర్ టి సిబ్బందితో పాటు జిల్లా పోలీసులతో కలిసి సుమారు 100 మందితో 10వ వార్డులలో ఫ్లాగ్మార్చ్ నిర్వహించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఎన్నికలవేళ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు రాజకీయ నాయకులు సహకరించాలన్నారు.జగిత్యాలమున్సిపాలిటీ పరిధిలో




పలు సమస్యాత్మకంగా వార్డులలో 150 మంది సిబ్బందితో ప్రత్యేక చర్యలు చేపట్టామని జగిత్యాల జిల్లా డిఎస్పి రఘు చందర్ తెలిపారు అన్నారు.

## బండి సంజయ్, గంగుల తీరుతో కరీంనగర్ అవినీతిమయమైంది

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. వీరి తీరుతో కరీంనగర్ అవినీతిమయమయిందని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఎంఐఎంతో కాంగ్రెస్ పార్టీ రూ.100 కోట్ల డీల్ చేసుకుందంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కరీంనగర్ కార్పొరేషన్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒప్పందం కుదుర్చుకు న్నాయని పొన్నం మండిపడ్డారు. ఈ పార్టీల పరస్పర అవగాహనతోనే అభ్యర్థుల ఎంపిక జరిగిందని ఆరోపించారు. బండి సంజయ్, గంగుల కమలాకర్ తీరుతో జిల్లా అవినీతిమయంగా మారిందని అన్నారు. పదేళ్లలో కరీంనగర్ జిల్లా పూర్తిగా నిర్లక్ష్యానికి గురయిందని చెప్పారు. జిల్లా పరిధిలోని కొండగట్టు, వేములవాడ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

## భారీ ఆన్లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు

-మొదటిపేజీ తరువాయి

ఆన్లైన్ గేమింగ్ పేరుతో డొల్ల కంపెనీలతో కోట్లాది రూపాయల మళ్లింపు చేస్తున్నట్లు డీజీజీఐ గుర్తించింది. 5 వేల కోట్ల రూపాయలు టాక్స్ ఎగ్గొట్టి దుబాయ్కి మళ్లించినట్లు తేలింది. టెక్నాలజీని వాడిన హైదరాబాద్ వాసులు బ్యాంకులకే టోకరా వేశారు. ఓటీపీ లేకుండానే 5 వేల కోట్లు నిధుల బదలాయింపు జరిపారు. దుబాయ్ కేంద్రంగా 'మాస్టర్ మైండ్' కొనసాగింది.. హైదరాబాద్లో తీగ లాగితే కదిలిన డొంక కదిలింది. నిబంధనలకు విరుద్ధంగా రియల్ మనీ గేమింగ్.. జీఎస్టీ ఎగ్గొట్టేందుకు ఎస్క్రో ఖాతాల వినియోగించినట్లు డీజీజీఐ తెలిపింది. ఓషియానిక్ వెబ్ సొల్యూషన్స్, వెబ్విన్ సొల్యూషన్స్ అనే నకిలీ కంపెనీల ద్వారా నిధుల మళ్లించారు. వెబ్సైట్ల ద్వారా అక్రమ దందా సాగింది. బ్యాంకింగ్ వ్యవహారాలను దుర్వినియోగం చేసి, ఆడిట్కు దొరక్కుండా జాగ్రత్తపడ్డారు కేటుగాళ్లు. 'విగోఫిన్' డైరెక్టర్లు ప్రభు కుమార్, రాజశేఖర్ రెడ్డిలపై అధికారుల నిఘా పెట్టారు. ప్రధాన నిందితుడు దుబాయ్ నుంచి ఈ నెట్వర్క్ను నడిపిస్తున్నట్లు గుర్తించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరగాలి

**- రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాణి కుమిదిని**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09 (తెలంగాణ పత్రిక):**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ను ఎలాంటి అనంతరాలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాణి కుమిదిని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికలు జరగనున్న జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికలను జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలపై సమీక్షించారు.




**పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం: జిల్లా కలెక్టర్ కె.హైమావతి**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లాలో ఎన్నికలు జరగనున్న 4 మున్సిపాలిటీలలో 1 లక్ష 1వెయ్యి 85 మంది ఓటర్లు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మునిసిపాలిటీల వారీగా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేశామని తెలిపారు. జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ 4 మున్సిపాలిటీలలో మొత్తం 72 వార్డులకు ఎన్నికలు జరగనుండగా 176 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, 1069 మంది పోలింగ్ సిబ్బంది ని నియమించామని, మొత్తం 18 రూట్లను 22 మంది జోనల్ అధికారులను నియమించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని 31 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి 31 మంది మైక్రో అబ్జర్వర్లను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేశామని, అన్ని పోలింగ్ కేంద్రాలలో 100% వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని మున్సిపాలిటీలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మరియు రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీస్ కమిషనరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ ద్వారా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించండి ఆశీర్వదించండి

**- 29 వ వార్డులో దూసుకుపోతున్న బిఆర్ఎస్**

**- అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 09 ( తెలంగాణ పత్రిక)**


మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేద్దాం! హామీలు అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెబుదాం మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం హోరెత్తుతోంది. వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని 29వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గంద్ర అమరేందర్ రావు అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. సోమవారం మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గల 29వ వార్డుకు గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఓపెన్ సైడ్ డ్రైనేజీలు అనునిత్యం వార్డు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని . అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వార్డు ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా చూసుకుంటానని వార్డులో ఏ సమస్య ఉన్నా వెంటనే నా దృష్టికి తీసుకుని రావాలని కోరారు. నన్ను ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. నేను ఆశతో రావడం లేదని ఆశయంతో వస్తున్నానని ధీమా వ్యక్తం చేశారు. అధికారం కోసం ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.



# కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9:**


మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం ఎన్నికల చివరి రోజు సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 4వ, 5వ, 13వ, 15వ, 16వ, 18వ మరియు 19వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు మహమ్మద్ షరీఫ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, సంతోష సత్తయ్య, నక్క సంతోష రాములు, సత్యలక్ష్మి యాదగిరి, సయ్యద్ మతిన్, మున్వర్ ఆలీ కు మద్దతుగా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి పాల్గొని, పలు వార్డులలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిజంగా ప్రజల వరకు చేరాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గోల్డ్ మెడలిస్ట్‌కు అండగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9:**

ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్యకు ఆటంకం ఎదుర్కొంటున్న మైక్రోబయాలజీ గోల్డ్ మెడలిస్ట్‌కు బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అండగా నిలిచారు. మైక్రోబయాలజీ డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించిన పేద విద్యార్థి శ్రీపతి ఉదయ్ కుమార్‌కు ఆస్ట్రేలియాలోని (ఆర్ఎమ్ఐటి) యూనివర్సిటీలో మైక్రోబయాలజీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుకునే అవకాశం లభించింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు ఆటంకం ఏర్పడడంతో, స్థానిక శాసనసభ్యులు బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద్ ని విద్యార్థి సహాయం కోసం ఆశ్రయించాడు. విద్యార్థి అభ్యర్థనకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సభ్యులకు విషయం తెలియజేయగా, ఎమ్మెల్యే సిఫారసుకు స్పందించిన లయన్స్ క్లబ్ సభ్యులు సోమవారం ఉదయం రూ.1,30,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ, తాను సిఫారసు చేసిన మూడు రోజులలోనే విద్యార్థికి అండగా నిలవడం ఎంతో అభినందనీయమని లయన్స్ క్లబ్ సభ్యులను ప్రశంసించారు. భవిష్యత్తులోనూ పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఇలాంటి సహకారం కొనసాగించాలని కోరారు. నియోజకవర్గంలో పేద విద్యార్థులు వైద్య, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యను పూర్తి చేసుకునేందుకు తన వంతుగా ఎల్లప్పుడూ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు ఆంజనేయులు, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ విజయ్ కుమార్ శెట్టి, సీనియర్ సభ్యులు చల్లా శ్రీనివాస రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కోలా వెంకటేష్, ముదిరాజ్ శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు గౌడ్, బాలరాజు, ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



## మేరా యువ భారత్ దక్షిణ కన్నడ - కర్ణాటక క్యాంప్ కి ఎంపికైన మల్లారెడ్డిపల్లి యువకుడు...

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్న దూలం సురేష్**

**వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 9 ( తెలంగాణ పత్రిక).**

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్ కర్ణాటక రాష్ట్రం మంగుళూరు లో ఈ నెల 12 నుండి 16 వరకు వారం రోజులు పాటు జరిగే ఐ ఎస్ వై ఈ పీక్యాంప్ కి తెలంగాణ రాష్ట్రం పలువురు ఎంపిక కాగా, కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామనికి చెందిన దూలం సురేష్ ఎంపికైనట్లు అలాగే ఈ క్యాంప్ కి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువ అధికారి ఎం.వెంకట రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సురేష్ ఎంపిక పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సురేష్ ను యువజన సంఘం అధ్యక్షుడు కర్రే నాని,దూలం నరేష్,తో పాటు యూత్ సభ్యులు పలువురు అధికారులు నాయకులు అభినందించారు.




## లింగన్నపేట హరిహర దేవాలయంలో అతిరుద్ర మహాయాగం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని హరిహర దేవాలయంలో శత చండీ పురచ్చరణ పూర్వక అతిరుద్ర మహాయాగం తేదీ 8, 2, 2026 ఆదివారం నుండి 15.2, 26 వరకు లోక కళ్యాణార్థం ఉభయ జగద్గురువులు వ్యాసోజుల రామశర్మ దేశపతి సుదర్శన్ శర్మ వ్యాసోజుల రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తేదీ 9, 2. 26 సోమవారం రోజున ఉదయం గురు ప్రార్థన గణపతి పూజ పుణ్య వాచనము పంచగవ్య ప్రశనము నంది సామరధన అంకురావణం అఖండ దీపస్థాపన ఆతిరూప మహా సంకల్పం కళాశాస్థాపన మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం త్రిశతి అర్చన మహా మంగళహారతి మంత్రపుష్పము సాయంత్రం మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం రుద్ర కమార్చన మహా మంగళ హారతి రాజోపాచార పూజ తీర్థ ప్రసాద కార్యక్రమాలు జరిగాయి ఇట్టి కార్యక్రమంలో స్థానికులతో పాటు వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 5వ ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో గెలుపొందిన సిద్దిపేట విద్యార్థులు





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09 (తెలంగాణ పత్రిక):**

ఈనెల 8న హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో న్యూ డ్రాగన్ ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 5వ ఇంటర్నేషనల్ వారు నిర్వహించారని స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ సిహెచ్ బాలు తెలిపారు. ఐదవ ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో స్పార్క్ కుంపు విద్యార్థిని విద్యార్థులు ఇంద్రానగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల కటాస్ విభాగంలో సృజన, హర్షిత, యశస్విని, ప్రవళిక, మనస్విని ప్రవళిక, బాలుర విభాగంలో రాము, వీరేంద్ర, శ్రేయాన్స్, చేతన్, నిహాల్ ప్రథమ ద్వితీయ స్థానాల్లో గోల్డ్ సిల్వర్ మెడల్స్ సర్టిఫికెట్లు గెలుపొందినట్టు స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ సిహెచ్ బాలు తెలిపారు. విజేతగా నిలిచిన విద్యార్థులను చీఫ్ ఇన్స్పెక్టర్ ఎస్ రఘునందన్ రెడ్డి, నాట్కో ఇంద్రనగర్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ ప్రభాకర్ రెడ్డి అభినందించారు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## 29వ వార్డు ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.



కోదాడ : ఫిబ్రవరి 09(తెలంగాణ పత్రిక)

మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో 29వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మేదర లలిత కి మద్దతుగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొనిమాట్లాడుతూ. లలిత కు గతంలో కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవం తో పాటు ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి అని, లలిత సేవలకు గుర్తింపు గా ఉత్తమ కౌన్సిలర్ అవార్డు కూడా లభించిందని, నిరంతరం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే లలిత కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పోలింగ్ అధికారులు, సిబ్బంది మూడో విడత ర్యాండమైజెషన్ ప్రక్రియ సోమవారం నిర్వహించారు.జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చేశారు.కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, నోడల్ అధికారి భారతి, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పెట్టుబడుల పై అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రోజున కామర్స్ డిపార్ట్మెంట్ విభాగ అధ్యాపకులు మహేష్, జగన్నాథం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన ముఖ్య వక్తలుగా లక్కం గణేష్ మాట్లాడుతూ డబ్బులు సంపాదించడం ఎలా వాటిని ఏవిదంగా మధుపు చేస్తే లాభాలు అర్జించవచ్చు అనే విషయాల గురించి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంప్రభాకర్ అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసక్తిగల రైతు సోదరులు ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజర్ లో సభ్యులుగా చేరండి..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 9 ( తెలంగాణ పత్రిక).

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వీణవంక సభ్యులకు నమస్కారం. మన యొక్క సహకార సంస్థ ఎస్ పి ఓ(ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్)కు ఎంపిక కావడం జరిగింది. కావున ఇట్టి సంస్థ యందు సభ్యత్వం కొరకు 2000 రూపాయలు చెల్లించి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లో మెంబర్ కాగలరు. ఇందులో కేవలం 750 మంది సభ్యులకు మాత్రమే అవకాశం కలదు. ఇట్టి అవకాశంను గౌరవ సభ్యులు సద్వినియోగం చేసుకోగలరు. ఈ అవకాశం కేవలం కొన్ని రోజులు మాత్రమే కలదని అధికారులు తెలిపారు.

# డబుల్ బెడ్ రూంలు పూర్తి చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- హౌసింగ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పీఆర్ శాఖల అధికారులతో సమీక్ష

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, తెలంగాణ పత్రిక

జిల్లాలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూంలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో హౌసింగ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పీఆర్ శాఖల అధికారులతో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వేములవాడ, కొండా పూర్, మద్దికుంట, బద్దెనపల్లి, తంగళ్ళపల్లిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతుండగా వాటిపై సమీక్షించారు. ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో ఆరా తీశారు. ఆయా ఇండ్ల పనులను గృహ నిర్మాణ శాఖ ఆద్వర్యంలో చేపట్టి ..త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.



కార్యక్రమంలో హౌసింగ్ డీఈ సాజిద్, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్. 55వ ఆవిర్భావ దినోత్సవం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, పి ఆర్ టి యు టీఎస్. (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్) 55వ, ఆవిర్భావ దినోత్సవం ఎం.ఆర్.సి. గూడూరు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సోనబోయిన రవిచంద్ర పతాకావిష్కరణ చేసి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జింజిరాల రవికుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అందరూ వృత్తి నిబద్ధతతో పని చేయాలని గుర్తు చేశారు. రాష్ట్ర బాధ్యులు రాసమల్ల లక్షపతి మాట్లాడుతూ 55 సంవత్సరాలుగా పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నదని, ఉపాధ్యాయులకు కావలసిన అనేక జీవోల కోసం కృషిచేసి సాధించిందని తెలియజేశారు. మండల అధ్యక్షుడు సోనబోయిన రవిచంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం సాధ్యమైనంత తొందరలో పిఆర్సిని ప్రకటించాలని, హెల్త్ కార్డుల ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు అమల్లోకి రాకపోవడం బాధాకరమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హెచ్ ఎమ్. ఎస్. సత్యనారాయణ, జిల్లా బాధ్యులు ఊక లక్ష్మయ్య, తొగరు కమలాకర్




రెడ్డి, వాంకుడోత్ రాముడు, దిడ్డి అనిల్, నీలం రమేష్, మనుగొండ రమేష్, తీగల శ్రీనివాస్, జిల్లా మహిళా కార్యదర్శి పి సునీత, మండల బాధ్యులు వి. గోపీ నాథ్, మండల మహిళా అధ్యక్షురాలు సిహెచ్ అనిత, మండల మహిళా కార్యదర్శి గట్టు రజిత, మండల కార్యదర్శి మాదారపు అశోక్, ఎన్. ఆనంద్, సంగెపు శ్రీను, బి. స్ఫూర్తి వాహిని,చింత అర్జున్ రావు, రాజ్యలక్ష్మి, డాక్టర్ సిహెచ్. కృష్ణమూర్తి, వేముల కృష్ణమూర్తి, రఘు, కన్న వెంకటేశ్వర్లు, డి. మమత, యాక లక్ష్మి, వేముల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రచార హోరు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం, దోమడుగు, బొంతపల్లి, వీరన్నగూడెం, గుమ్మడిదల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ కోఆర్డినేటర్ జైపాల్ పాల్గొన్నారు. అన్నారం గ్రామంలోని 4,5,6,7,8 వార్డుల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు నిర్మల, యాదగిరి, మమత, భానుచందర్, శ్రీదేవిలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అలాగే దోమడుగు గ్రామంలో 3వ వార్డు అభ్యర్థి నవీన్ రెడ్డి, 9వ వార్డు అభ్యర్థి మౌనిక రెడ్డి, 18వ వార్డు అభ్యర్థి గోవర్ధన్ గౌడ్, 19వ వార్డు అభ్యర్థి వరలక్ష్మిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇక బొంతపల్లి, వీరన్నగూడెం గ్రామాల్లో 10,16,17,20,21,22 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మహేశ్వరి, జైపాల్ రెడ్డి, నాగేందర్ గౌడ్, శివాని, మల్లేష్, మంజులలకు మద్దతుగా ప్రచారం సాగింది. గుమ్మడిదల గ్రామంలోని 1,2,11,12,13,14,15 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రేమలత, రమ్య, నర్సింగ్ రావు, సంగీత, నారాయణ రెడ్డి, తులసి దాస్, సులోచనలకు మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులు వీధివీధినా ప్రచారం



నిర్వహించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మున్సిపాలిటీలో సమగ్ర అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీనే సరైన ఎంపిక అని పేర్కొంటూ, హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# మధిర గడ్డ పై ప్రచారం చివరి రోజు హోరెత్తించిన గులాబీ శ్రేణులు

- ఇచ్చిన హామీలు నెరవేర్చి మధిర ప్రజలను భట్టి ఓట్లు అడగాలి
- మాజీ ఎంపీ నామ

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీ కార్డులకు రెండున్నర ఏళ్లు అయినా అమలు కాలేదు మాజీ ఎంపీ నామ కేసీఆర్ పాలనలోనే మధిర పట్టణం అభివృద్ధి మాజీ ఎంపీ నామ ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ మాజీ ఎంపీ నామ అధికారంలో వచ్చిన రెండేళ్ల తర్వాత మధిర అభివృద్ధి గుర్తుకు వచ్చిందా మాజీ ఎంపీ నామ మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజున మధిర పట్టణంలోని 4, 11, 12, 13, 14, 17, 18, 20, 21, 22 వార్డుల్లో బీఆర్ఎస్ తరపున, అలాగే బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్, మధిర అసెంబ్లీ ఇంచార్జి లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో, గులాబీ శ్రేణులు కూటమి అభ్యర్థులతో కలిసి ప్రచారాన్ని హోరెత్తించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మధిర నియోజకవర్గానికి చెందిన పలు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ, మధిర మున్సిపాలిటీలో ప్రజలను ఓట్లు అడగడానికి ముందు భట్టి విక్రమార్క శాసనసభ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులు ఇచ్చి, మూడు నెలల్లో అధికారంలోకి రాగానే అందులో ఉన్న హామీలన్నింటినీ అమలు చేస్తామని చెప్పిన భట్టి విక్రమార్క, రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ హామీలను ఎందుకు నెరవేర్చలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మధిర పట్టణంలో జరిగిన ప్రతి అభివృద్ధి పనీ కేసీఆర్ పాలనలోనే జరిగిందని నామ తెలిపారు. 100 పడకల ఆసుపత్రి, ట్యాంక్‌బండ్ నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్, పార్కులు సహా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేశామని గుర్తు చేశారు. మధిర పట్టణంలో తాగునీటి, సాగునీటి సమస్యలు లేకుండా, కరెంటు కష్టాలు తొలగించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల వేళ శంఖుస్థాపనలు, నిధుల మంజూరు పేరుతో హడావుడి చేస్తున్న భట్టి విక్రమార్కకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచిన తరువాతే మధిర అభివృద్ధి గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. ఆటో కార్మికుల జీవన భద్రత, సంక్షేమంపై కాంగ్రెస్‌కు ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అలాగే అర్హులైన ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా ఇల్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున, అలాగే బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధి పాలనకు మద్దతుగా నిలవాలన్నారు. మధిర ప్రజలు కేసీఆర్ పాలన కాంగ్రెస్ పాలన మధ్య తేడాను గమనించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని, కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను ఘన విజయం దిశగా నడిపించాలని నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీ కౌన్సిలర్ లను గెలపించాలి

**- బీసీల ఓట్లు బీసీలకే వేయాలి అనే గోడ పత్రికలను పూలే విగ్రహం వద్ద విడుదల చేసిన లింగం గౌడ్**

**మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 9:(తెలంగాణ పత్రిక):-**

ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా జనరల్ స్థానాలలో బరిలో నిలబడిన బీసీలను గెలిపించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ వెల్లడించారు. బీసీల ఓట్లు బీసీలకే వేయాలి అనే గోడ పత్రికను స్థానిక పూలే విగ్రహం వద్ద విడుదల చేసిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో 50 శాతం పైగా బీసీలు ఉన్నారని జనరల్ స్థానాల్లో నిలబడ్డ బీసీలందరిని పార్టీలు చూడకుండా బీసీల కాదా అని చూడాలని అన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఎక్కువ సంఖ్యలో బీసీలు కౌన్సిలర్ గా గెలిచి బీసీల ఆత్మ గౌరవాన్ని చాటాలని అన్నారు. ఇంకా ఎన్ని సంవత్సర్సరాలు బానిసలుగా బతుకుదామని అన్నారు.మాజీ, ప్రస్తుత మంత్రులు, ఎంపీ లు ఎమ్మెల్యేలు అంతా అగ్రికులాల వారేనని కనీసం మనం బీసీలం కౌన్సిలర్లుగా కూడా కాలేమా అని ప్రతి ఒక్క బీసీ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. అగ్రకులాలకు లేని పార్టీల పట్టింపులు బీసీలకు ఎందుకు అని మనకు మనం ప్రశ్నించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో,:బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు



యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ యువజన నాయకులు ఎస్పి నాయుడు, దాసరాజు శ్రీనివాస్ కే.కోటయ్య, శాంతిబాబు, గోవింద్, సాగర్, బాలునాయక్, జహంగీర్, కొండల్, సామియిల్, సతీష్, ఎల్లేష్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పక్రియ సాఫీగా జరగాలి

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 ఫిబ్రవరి**

మున్సిపల్ ఎన్నికల పక్రియ సాఫీగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల అధికారులకు స్పష్టం చేశారు.సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలో జరుగనున్న నాలుగు మున్సిపాలిటీ ఎన్నికలు సాఫీగా జరగాలనన్నారు. ఏవైనా ఎన్నికల నిర్వహణ పనులు పూర్తి కాకపోతే ఈ రోజు పూర్తి చేసి,రేపు ఉదయం 9 గంటల వరకు ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాశీలో రిపోర్ట్ చేయాలన్నారు.ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేసి మార్గనిర్దేశనంచేయాలన్నారు.ఆర్వోలు, జోనల్ అధికారులు ఎన్నికల వస్తూ సామాగ్రిని పరిశీలించుకొని,పోలీస్ సంబంధిత ఎస్కార్ట్ వాహనం తో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం నియమాలను అనుసరించి పత్రాలను



నింపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణం మరింత అభివృద్ధి





**-ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం..**
**- పెద్దపల్లి మున్సిపల్పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం**
**-త్వరలో పెద్దపల్లిలో ఐటీ పార్కు, ఆటోనగర్ ఏర్పాటు**
**- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 09 ( తెలంగాణ పత్రిక )**

అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూ.. పట్టణాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించినట్లు, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే పట్టణాలు మరింత అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన యుద్ధ భేరి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతోపాటు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. గూడులేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆశ్రయం కల్పించినట్లు పేర్కొన్నారు. నిరుపేదలకు త్వరలోనే ఇంటి స్థలాలను కేటాయించి గేటెడ్ కమ్యూనిటీ కాలనీ ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో త్వరలోనే ఐటీ పార్కు ఏర్పాటు చేయబోతున్నట్లు, ఆటో కార్మికుల కోసం ఆటో నగర్ నిర్మాణానికి స్థల సేకరణ కూడా చె స్తున్నామని ప్రకటించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ మంజూరులో పెద్దపల్లి అగ్ర స్థానంలో నిలిచిందని, అందుకు స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు కృషి ఫలితమేనన్నారు. రూ. కోటితో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్టడీ కోచింగ్ సెంటర్ భవన నిర్మాణం. అత్యాధునిక ఎ కర్యాలతో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. అర్హులైన రైతులందరికి రూ. 2లక్షల రుణ మాఫీ అందించామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించి పెద్దపల్లి పట్టణ ప్రజలు అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే వి జయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాభివృద్ధికి రూ.92 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మరో రూ.22 కోట్లు మంజూరు చె యించామని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమాన్ని జోడెద్దుల్లా పరిగెత్తిస్తున్నట్లు వివరించారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో 36 మంది కాంగ్రెస్ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించే బాధ్యత ప్రజలదేనని, పట్టణాభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెద్దపల్లి నియోజకవర్గానికి నిధుల ప్రవాహాన్ని తెప్పిస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన వెంటనే పారదర్శకంగా జవాబుదారితనంతో ప్రజలకు సేవ చేసి గుర్తింపు పొందాలని సూచించారు. పట్టణాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి ఎన్నికల ఇన్చార్జి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాడిచన్ పల్లి హై స్కూల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 09:(తెలంగాణ పత్రిక):**

పాపన్నపేట మండలంలోని పొడిచన్ పల్లి హైస్కూల్లో సోమవారం స్వయంపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయురాలిగా కీర్తన,ఎం ఈఓ గా తేజస్విని, డిప్యూటీ డి ఈ ఓ గా పరమేశ్వర్, డిఈ ఓగా సాయి చరణ్ గౌడ్,కలెక్టర్ గా పావని ఉపాధ్యాయులుగా పి ఈటీలు గా విద్యార్థులు వ్యవహరించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి వారికి పాఠాలు భోదించారు. పాఠశాల లో తమకు ఈరోజు ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. భవిష్యత్లో ఉన్నత స్థానాలలో తాము ఉంటామని తెలిపారు.ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇంచార్జి ఎంఈఓఎ.ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, మాధవ రెడ్డి, కె.కిషన్,పి. భద్రయ్య, జి.భవానీ ప్రసాద్,డి. గన్ను,సుబ్బారావు, శివశంకర్,శివలింగం గౌడ్, చంద్రకాంత్,డాక్టర్ బి. దేవయ్య, శశికళ పిడి. మహిపాల్ ,పాషా లు బహుమతులు అందించారు.



## నిత్యం పరమాత్ముని పూజించి అనుగ్రహం పొందండి

**- రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి**



**పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 09:(తెలంగాణ పత్రిక):**

పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్పల్లి గ్రామంలో శ్రీ ఉమా కేదారేశ్వర క్షేత్రంలో ప్రతి నెల జరిగే పూజా కార్యక్రమంలో భాగంగా సోమ వారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం రంగం పేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మదానంద సరస్వతి స్వామివారి హాజరై మాట్లాడుతూ పరమాత్ముడికి మించిన సేవ మరొకటి లేదని, నిత్యం పరమాత్ముని పూజించడం వల్ల మనశ్శాంతి లభిస్తుందన్నారు.దైవ బలానికి మించిన బలం మరొకటి లేదని పేర్కొన్నారు. స్వామివారికి పాదపూజను పాపన్నపేట గ్రామానికి చెందిన గాజవాడ రాజేశ్వర్ గుప్తా దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు స్వామివారినీ దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజ శేఖర్ శర్మ, శ్యాంసుందర్ శర్మ,రామ్ శర్మ, నర్సింలు గుప్తా,ఇంద్రసేనారెడ్డి, భూమయ్య గుప్తయాబన్న గుప్తా,భూషణం గుప్తా,ఎర్రం రవీందర్ గుప్తా,విట్టల్ గుప్తా, సంగమేశ్వర్ గుప్తా తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి ఎర్ర రాజు**

**మెదక్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 09 (తెలంగాణ పత్రిక):**



మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర రాజు సోమవారం మాట్లాడారు. ప్రభుత్వం రేషన్లైజేషన్ ప్రక్రియ చేపట్టే ముందు జీ.వో.నెంబర్ 25ను సవరించి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయు లను ఎక్కువ సంఖ్యలో ఉండేలా చూడాలని అన్నారు. ప్రాథమిక విద్య బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏ.ఎన్ఆర్ ప్రాథమిక విద్య మరింత భారం కాకుండా ఉండేలా చర్యలు ఉండకూడదని తెలిపారు. పిఆర్సి వెంటనే ప్రకటించాలని పెండింగ్ కరువు బత్యాన్ని వెంటనే ఇవ్వాలని పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం ప్రతి నెల 1000 కోట్ల విడుదల చేయాలని హెల్త్ కార్డ్స్ మంజూరులో ప్రభుత్వం చొరచూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎస్టియు బాధ్యులు జహీర్, వసంత్, మధు, స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**- ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య**






**మెదక్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 09 (తెలంగాణ పత్రిక):**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు సుమారు 400 మంది విద్యార్థుల కు సోమవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపాడు. సంగీత మెడికల్ అధికారి వీర్ కుమార్ తూప్రాన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు చేయడం జరిగింది అన్నారు. సుమారు 50 మంది విద్యార్థులు దృష్టి లోపాలున్న వారిగా గుర్తించి వీరికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తామన్నారు. ఆరోగ్యం పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ప్రతిరోజు స్నానం చేయడం భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా కడుకోవాలని మనం నివసించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస రావు, నరసింహారెడ్డి ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మల్లన్నకు బోనాలు



మెదక్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 09 (తెలంగాణ పత్రిక):

మండల పరిధి చేరిలా గ్రామంలో కురుమ కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం మల్లన్నకు అంగరంగ వైభవంగా అగ్నిగుండాలు బోనాలు ఒగ్గ కళాకారులు డోలు వాయిద్యాల శివసత్తుల విన్యాసాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం మల్లన్న కళ్యాణం నిర్వహించారు. మహిళలు మల్లన్నకు ఒడిబియాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఒగ్గ కళాకారులు మల్లన్న కథ చెప్పి అందరిని ఆకట్టుకున్నారు. మల్లన్న బోనాలకు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచి బంజే లావణ్య రవి ఉపసర్పంచి బత్తుల నవీన్ కు కురుమ కులస్తులు శాలువలతో సన్మానించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మల్లన్నకు మొక్కులు సమర్పించారు ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

- 13వేలు జప్తు, కేసు నమోదు



పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 09:(తెలంగాణ పత్రిక ):

అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై పాపన్నపేట ఎస్ఐ, స్పెషల్ పార్టీ పోలీసులు దాడి చేసి రూ.13,వేల నాలుగు వందలు జప్తు చేసి పేకాట రాయుళ్ళ పై కేసు నమోదు చేసినట్లు పాపన్న పేట ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం అటవీ ప్రాంతంలో శంకరంపేట మండలంలోని చందంపేట గ్రామానికి చెందిన ఇరువురు తోపాటు అన్నారం గ్రామానికి చెందిన మరొకరు కలసి పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ స్పెషల్ పార్టీ పోలీసులు దాడి చేసి రూ.13వేల నాలుగు వందల రూపాయలతో పాటు ముగ్గురిని అదుపులోకి తీసుకొని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తాహసిల్దార్ ముప్పు కృష్ణకు విజ్ఞాపన పత్రం అందజేసిన

- తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య




నల్లబెల్లి ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండల కేంద్రంలోని స్థానిక మండల రెవిన్యూ తాసిల్దార్ ముప్పు కృష్ణ కి విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పొనగండ్ల గ్రామంలో ఎనిమిది సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసిన నిందితులను గుర్తించి చట్టం కింద కేసులు నమోదు చేయాలని అదేవిధంగా అత్యాచారాన్ని గురైన బాలిక కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేసియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని బాలికకు వైద్యానికి అయ్యే ఖర్చులు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సభ్య సమాజంలో తలదించుకునేలా జరిగినటువంటి సంఘటనపై సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని దోషులను కఠినాతి కఠినంగా శిక్షించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కి హృదయపూర్వకంగా వేడుకుంటున్నాము ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికిరత్నం యువ నాయకులు ప్రకాష్ మేరు సంఘం మండల కార్యదర్శి ఓదెల రవి జితేందర్ ప్రకాష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

- గూడూరు మాజీ జడ్పిటిసి మొహమ్మద్ ఖాసిం ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, అధికార కాంగ్రెస్ పార్టీ పాలన నచ్చక గూడూరు మండలం కోబల్ తండా గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ మూడు కమలశ్రీను, నూతనంగా ఎన్నికైన 7వార్డు సభ్యులు ఇస్లావత్ సుమన్, 8వ వార్డు సభ్యులు మూడు బాలు నాయకు, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గూగులోతు బాలాజీ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దారావత్ శ్రీనివాస్, నునావత్ అనీల్ లు, గూడూరు మాజీ జెడ్పిటిసి మహమ్మద్ ఖాసిం ఆధ్వర్యంలో, కోబల్ తండా సర్పంచ్ బోడ కవిత భాస్కర్, ఉప సర్పంచ్ లావుడియా బాలాజీ చౌహాన్ నాయకత్వం లో సోమవారం రోజున క్యాంప్ ఆఫీస్ లో మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ కండువా కప్పి భారత రాష్ట్ర సమితి పార్టీలో కి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో



సీతానాగారం మాజీ ఎంపీటీసీ దేశీడి మన్మోహన్ రెడ్డి, గూడూరు మండల నాయకులు బెజ్జం రమేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి భాషిపాక నవీన్ కుమార్, కోబల్ తండా అమ్మ, బాలు, నామ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్

- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్
- ఎం .మకరందు ఐఏఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 ఫిబ్రవరి

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధన అనుసరించే మున్సిపల్ పోలింగ్ ,కౌంటింగ్ లను నిర్వహించాలని ఎన్నికల సంఘం అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ మకరందం అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను, రిసెప్షన్,కౌంటింగ్ కేంద్రాలతో పాటు తూప్రాన్ పట్టణం బాలికల ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ మకరందు మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమాలను పాటించి మున్సిపల్ పోలింగ్, కౌంటింగ్ లతో పాటు ఎన్నికలు ప్రశాంతంగా జరగాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ ఎలక్షన్ కమిషనర్ మకరందుకు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్,అదనపు ఎన్నికల అధికారి నగేష్లు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.



జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సరళి పై చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయచంద్ర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ,డీఎస్పీ, సి ఐ, ఎస్ ఐ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు యూరియా యాప్ అవగాహన సదస్సు

చిలుకూరు ఫిబ్రవరి 09: ( తెలంగాణ పత్రిక )

మండలంలోని పాలేఅన్నారం సొసైటీ పరిధిలో ఉన్న నారాయణపురం సీతారాంపురం శీతల తండా గ్రామ రైతులకు సంగం సొసైటీ బ్యాంకు ఆధ్వర్యం లో సోమవారం రైతులకు యూరియా యాప్ అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి మూడు గ్రామ సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్ ముఖ్య అతిథులుగా రావడం జరిగింది, అనంతరం సంఘం సొసైటీ బ్యాంకు ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం చేశారు, అదేవిధం గా నారాయణపురం గ్రామ సర్పంచ్ మండవ జయమ్మ మాట్లాడుతూ, రైతులకు యూరియా ఇబ్బంది లేకుండా చూడాలి అని కోరడమైనది సీతారాం పురం గ్రామ సర్పంచ్ పులగం శైలజ లక్ష్మీనారాయణ వారు మాట్లాడుతూ గ్రామం లో గోదాం ఏర్పాటు చేసి దానిద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు మా దగ్గరే ఇవ్వాలని అడగడం జరిగినది దానికి సొసైటీ సీఈఓ స్పందించి మీ గ్రామంలో స్థలం కేటాయిస్తే జిల్లా అధికారులతో మాట్లాడి తప్పనిసరిగా గోదాం నిర్మించే విధంగా చూస్తాం అని చెప్పడం జరిగింది, శీతల తండా గ్రామ సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలు యూరియా కోసం అనేక ఏళ్లుగా ఇబ్బందులకు గురి అవుతున్నారు



వారి యొక్క శిరకాల కోరిక గోదాం నిర్మాణం దీని కోసం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తో మాట్లాడి కచ్చితంగా నిర్మాణం చేసి వచ్చే వానాకాలం సీజన్ వరకు అందుబాటులోకి వచ్చే విధంగా చేస్తాం అని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గంద్ర లింగస్వామి సునావత్ శకుంతల గన్న ప్రవీణ మరియు మూడు గ్రామాల పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## నర్సంపేట గల్లీ గల్లీలో అభివృద్ధి బీఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా

- బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- పార్టీ నాయకులతో కలిసి రోడ్ షో లో భారీ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలో ప్రతీ గల్లీ గల్లీలో వేస్తున్న సీసీ రోడ్లు, డ్రైన్లు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ఎమ్మెల్యే దొంతి ప్రశ్నించారు. మునిసిపల్ ఎన్నికల ప్రచారం చివరిరోజు నర్సంపేట పట్టణంలోని వరంగల్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దాదాపు 140 కోట్లతో నర్సంపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, దాదాపు అన్ని వార్డుల్లో పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ఎమ్మెల్యేగా నేను, ఎంపీగా బలరాం నాయక్ ఉన్నామని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మునిసిపల్ ఎన్నికల్లో 30కి 30 స్థానాల్లో గెలిపించాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో ఒక్క ఇల్లు కూడా నర్సంపేట నియోజక వర్గంలో ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నర్సంపేట పట్టణంలో విలీన గ్రామాలతో కలిపి 1100 ఇండ్లు మంజూరు చేసినట్లు అన్నారు. రేషన్ కార్డు ఇవ్వమన్నా కూడా గత ప్రభుత్వంలో పట్టించుకునే నాధుడే లేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నర్సంపేట పట్టణంలో కొత్తగా 1500 రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. నూతన పెన్షన్లు కూడా ఉగాది తరువాత ఇస్తామని అన్నారు. నర్సంపేట నుండి వరంగల్ నాలుగు లైన్ల రోడ్డు , నర్సంపేట నెక్కొండ



10 మీటర్ల రోడ్డు , నర్సంపేట -గూడూరు , నర్సంపేట - కేసముద్రం రోడ్డు మంజూరు చేశామని అన్నారు. మెడికల్ కాలేజ్ నిర్మించామని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారని కేవలం హాస్పిటల్ బిల్డింగ్ మాత్రమే వారు నిర్మించారని అది కూడా అసంపూర్తిగా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మిగిలిన పూర్తి చేయించి ప్రారంభించామని, మెడికల్ కాలేజీ కోసం 100 కోట్లు మంజూరు చేసి ఇటీవల టెండర్ కూడా పూర్తి చేశామని అన్నారు. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. నర్సంపేట మునిసిపల్ లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్దికి చేయూత అందించాలని కోరారు.

## బోధన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జోరు ప్రచారం

తెలంగాణ పత్రిక బోధన్ మండలం ఫిబ్రవరి 9

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని 6వ. వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన అభ్యర్థి తరపున బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పార్టీ నాయకులతో జోరుగా ప్రచారం చేస్తున్నారు ఆరో వార్డులు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లతో కలిసి మాట్లాడి గత ప్రభుత్వం మీకు ఏమి చేయలేదని ఇప్పుడు ప్రస్తుతం మేము సిసి రోడ్లు డ్రైనేజీలు డబల్ బెడ్ రూములు మరియు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తానని కచ్చితంగా అభ్యర్థిని గెలిపించి తీరాలని ఆయన అన్నారు ఆయన వెంట మాజీచైర్పన్ శరత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డెలికేట్ గంగ శంకర్ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు కార్యకర్తలు



వందల సంఖ్యలో పాల్గొని ప్రచారం చేయడం జరిగింది.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీలో ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ అన్నారు

ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక



సోమవారం ఆయన చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన చండూరు మున్సిపల్ ఎన్నికల డిఆర్సి సెంటర్ ను తనిఖీ చేశారు. స్టాచ్యుటరీ,నాన్ స్టాచ్యుటరి మెటీరియల్‌ను విభాగాల వారీగా లేబులింగ్ చేసి అమర్చాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సామ్రాగ్రి రిజిస్టర్లు, చెక్‌లిస్ట్‌లను స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. మెటీరియల్ రిసీవింగ్, ఇష్యూ ప్రక్రియలు పూర్తిగా మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగేలా చూడాలని, సిబ్బంది రాగానే ముందుగా హాజరు తీసుకొని చెక్ లిస్ట్ లో ఉన్న ఎన్నికల సామాగ్రి లో ప్రతి వస్తువును అందేలా చూడాలని అన్నారు. రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే పోలింగ్ సిబ్బంది, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా సిబ్బందికి సమయానికి భోజనాలు, తాగునీరు, సదుపాయాలు కల్పించాలని సిబ్బంది వాహన పార్కింగ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. విశ్రాంతి కోసం వేచి ఉండే ప్రదేశం, శౌచాలయాలు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్స్, లైటింగ్ వంటి మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. భద్రతా పరంగా సెంటర్‌లో సీసీటీవీ పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు, పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని, మెటీరియల్ భద్రతకు ఎలాంటి లోపాలు ఉండకూడదని తెలిపారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి, పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెటీరియల్ పంపిణీ జరగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా జరగాలంటే ప్రతి స్థాయిలో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ ,మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఎంపీడీవో బండారి యాదగిరి ,తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- పోలింగ్ రోజున కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 ఫిబ్రవరి



మెదక్ మున్సిపాలిటీ పరిధిలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను అదనపు ఎస్పీ మహేందర్ గారు పరిశీలించారు. ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలను ఆయన సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా మెదక్ పట్టణంలోని వేస్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. అక్కడ భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల అమరిక, బ్యారికేడింగ్ విధానం వంటి అంశాలను పరిశీలించారు. ఎన్నికల సామగ్రి రవాణా సమయంలో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాడల్ డే కేర్ సెంటర్ పోలింగ్ కేంద్రాన్ని, అలాగే దయరా, నవాబ్‌పేట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.అనుమానాస్పద కదలికల పై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే విజయ వంతంగా నిర్వహించగలమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ గారి వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపల్ ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం సి.పి సాయి చైతన్య

తెలంగాణ పత్రిక బోధన మండలం. ఫిబ్రవరి 9.



బోధన్ మున్సిపల్ ఎన్నికలు నిర్వహణలో భాగంగా బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బోధన్ డివిజన్ పరిదిలో జరగనున్న సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను నేడు గౌరవనీయుల నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్., గారు బోధన్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ప్రధానంగా బోధన్ డివిజన్ పరిధిలో గల సమస్యాత్మకమైన మరియు అతిసమస్యాత్మకమైనటువంటి పోలింగ్ స్టేషనులను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ప్రతీ పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి , ప్రచారం , గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదర గొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు , మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సంబంధిత పోలీసు సిబ్బంది ఆయా ప్రదేశ్యలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు తెలియజేసారు. ఎన్నికల రోజు సిబ్బంది తెల్లవారుజామునే తమకు కేటాయించి నటువంటి పోలింగ్ బూతు యందు సక్రమమైన విధులు నిర్వహించాలని, ఎన్నికల తర్వాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం మొత్తము పూర్తి అయ్యేవరకు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని విధినిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్న అట్టి సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బోధన్ ఎ. సి. పి శ్రీ పి. శ్రీనివాస్, బోధన్ ఎస్. హెచ్. ఓ శ్రీ వెంకట్ నారాయణ, బోధన్ రూరల్ సి.ఐ శ్రీ విజయ్ బాబు, రుద్రూర్ సి. ఐ శ్రీ కృష్ణ,ఎలక్షన్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీరప్ప గడ్డలో రోడ్ల సమస్య పై జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసిన రాచకొండ శివకుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక



బీరప్పగడ్డ డివిజన్‌లో రోడ్ల దుస్థితిపై బీజేపీ యువ నాయకుడు బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివకుమార్ జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు సమర్పించారు. డివిజన్ పరిధిలోని ఉన్న ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్న స్థితిలో ఉండడం కొన్ని చోట్ల అసంపూర్తిగా వదిలేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాచకొండ శివకుమార్ పేర్కొన్నది ఏమనగా రోడ్ల దుస్థితి కారణంగా స్థానిక ప్రజలు రోజువారీ రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల పరిశుభ్రత సమస్యలు ఏర్పడి ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని చెప్పారు. ప్రత్యేకంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. స్థానిక ప్రజల తరపున జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి రోడ్లను మంజూరు చేసి పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు ప్రజా సమస్యలను అధికారులు త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ, ప్రాంత అభివృద్ధి కోసం తాను ఎప్పటికప్పుడు కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రాచకొండ శివకుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ఎల్లగొని పద్మమ్మ ఎంకె వరమ్మ నాగిళ్ల శ్రీనివాస్ బలం బీరప్ప మద్దూర్ బిచ్చిరెడ్డి కానుకుంట్ల కార్తీక్ రెడ్డి, రాజు, పవన్, చరణ్ పాల్గొన్నారు.

## మోకుదెబ్బ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జూలూరి మనీష్ గౌడ్



నర్సంపేట ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టాణానికి చెందిన జూలూరి మనీష్ గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ అనుబంధ సంఘం యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు నీయామక పత్రం సోమవారం అందజేసినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. గౌడ కులస్తుల అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం మనీష్ గత కొన్నేళ్లుగా చేస్తున్న కృషిని గుర్తించి యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు. ఈ పదవిలో మనీష్ గౌడ్ రెండేళ్లు కొనసాగుతాడన్నారు.తనను యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన అనంతుల రమేష్ గౌడ్, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్, ఎరుకొండ కర్ణాకర్ గౌడ్ లకు మనీష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## అరోన్ జార్జ్ కు ఘన స్వాగతం పలికిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక



భారతదేశానికి ఐ సి సి అండర్19 క్రికెట్ వరల్డ్ కప్ విజయం అందించిన మల్లాపూర్ వాసి ఆరోన్ జార్జ హైద్రాబాద్‌కి వచ్చిన సందర్భంగా స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి శంషాబాద్ విమానాశ్రయం లో స్వాగతం పలికిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భారతదేశానికి ప్రతిష్టాత్మకమైన ఐ సి సి అండర్19 క్రికెట్ వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించి దేశానికి గర్వకారణంగా నిలిచిన మల్లాపూర్ వాసి ఆరోన్ జార్జ కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు ఆరోన్ జార్జ్ఈ ఘన విజయం యువతకు ప్రేరణగా నిలుస్తుందని భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు మల్లాపూర్ ప్రాంతానికి ఉప్పల్ నియోజకవర్గానికి ఆయన తెచ్చిన కీర్తి అపూర్వమని ఎమ్మెల్యే ప్రశంసించారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు కారు గుర్తు పై ఓటేసి కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పాలి

- గతంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఇప్పుడు పోటీ చేసిన అభ్యర్థులను గెలిపిస్తుంది
- మిర్యాలగూడ పుర పీఠం పై మిత్రపక్షాల జైత్రయాత్ర: ఇంటింటి ప్రచారంతో హోరెత్తించిన నాయకులు



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 9:(తెలంగాణ పత్రిక):-

మున్సిపల్ ఎన్నికల ప్రచారంతో మిర్యాలగూడ పట్టణం గులాబీమయమైంది. సోమవారం పట్టణంలోని 6, 15, 40 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ మరియు మిత్రపక్షాల ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, మరియు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లలో మహానేత నల్లమోతు భాస్కర్ రావు మిర్యాలగూడ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దారని, ఆయన అమలు చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలే తమ అభ్యర్థుల విజయానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. రెండేళ్ల రేవంత్ రెడ్డి సర్కార్ పాలన పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్‌కు ఓటుతో గట్టి గుణ పాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ముస్లిం మైనారిటీలు, కమ్యూనిస్టులు మరియు అన్ని వర్గాల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందని. మిత్రపక్షాలతో కలిసి మెజారిటీ వార్డులను కైవసం చేసుకుని పురపీఠంపై గులాబీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు..ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేయాలని వారు ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు.

## అంగన్వాడి నూతన భవనానికి భూమి పూజ చేసిన హులగేరా గ్రామ సర్పంచ్



తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్: ఫిబ్రవరి. 9న్యూస్

హులగేరా గ్రామంలో అంగన్వాడి కేంద్రం లేనందువలన ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి అంగన్వాడి భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులను అనుమతిని తీసుకోవడం జరిగింది. అంగన్వాడి కేంద్ర నిర్మాణానికి అధికారులు ఈరోజు ఇన్స్టుమెంట్ చేసి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొనడం జరిగింది.

## మనకోసం మన 29వ వార్డు అభివృద్ధి కోసం మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి గెలిపించాలని ఆశిస్తున్నాను




సంగారెడ్డి ఫిబ్రవరి 09 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి...

29వ వార్డు నుండి భారతీయ జనతా పార్టీ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశ్వంత్ ని నేను మన వార్డు సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరం అందు బాటులో ఉంటూ అవినీతి లేని విధంగా పనిచేస్తామని హామీ ఇస్తున్నాను గౌరవనీయులైన మన ఎంపీ ఎమ్మెల్సీల ద్వారా నిధులు సమకూర్చడం అభివృద్ధి చేస్తాం. మురళీకృష్ణ దేవాలయం ప్రాంతంలో సిసి రోడ్డు నిర్మాణం చేపిస్తాం ఒకటవది ఈ ఎస్ ఎస్ ఏ ఆర్ పెట్రోల్ పంపు వెనుక ప్రాంతంలో సిసి రోడ్డు నిర్మాణం చూపిస్తాం. వార్డుల్లోని మిగిలిన అన్ని ప్రాంతాల్లో సిసి రోడ్లను నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. మన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా 29వ వార్డు ప్రజలు అందిస్తానని హామీ ఇస్తున్నాను. పీఎం కిసాన్ సంవత్సరానికి 6000 రైతులకు ఆర్థిక సహకారం. ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదరికంకి వేట ఐదు లక్షల రూపాయలు వైద్య బీమా. జాన్ జోసదీ యోజన ద్వారా తక్కువ ధరలకే మందుల అందజేత. పీఎం ఆవాస్ యోజన ద్వారా అవార్డులోని పేదలకు ఇండ్ల నిర్మాణం. అమృత 20 ద్వారా వార్డుల్లోని ప్రజలందరికీ స్వచ్ఛమైన నీరు అందజేత. బియ్యం సన్నిధి ద్వారా వార్డుల్లో చిన్న వ్యాపారులకు తక్కువ వాడితో రుణ సహకారం. పీఎం ఆవాస్ యోజన ద్వారా వార్డులోని పేదలకు ఇండ్ల నిర్మాణం. బియ్యం సన్నిధి ద్వారా వార్డుల్లోని సున్న వ్యాపారులను తక్కువ వాడితో రుణ సహకారం. పేదలకు ముదురుతున్న ఉచిత బియ్యం పథకాన్ని మరింత పటిష్టంగా అమలు. ఎంఆర్ఎఫ్ కాలనీలో డ్రైనేజీ మరియు ఎంపీ ఎమ్మెల్సీ పోవడం లేదు నిర్మాణంలో మార్క్ నగర్ సిద్ధార్థ నగర్ గణేష్ నగర్ డ్రైనేజ్ మరియు రోడ్ల కేంద్రం నిర్మాణంలో కేంద్ర నిధులతో చేపిస్తాం.

## చెరువులో పడి యువకుడు మృతి

నార్సింగి ఫిబ్రవరి 09 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో చేపల వేటకు మిత్రులతో వెళ్ళిన వ్యక్తి నీట మునిగి ప్రమాదవశత్తు మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ సృజన తెలిపిన వివరాల ప్రకారం శంకాపూర్ గ్రామానికి చెందిన బైకరి రమేష్ (26) తండ్రి కొమరయ్య కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. రమేష్ సోమవారం ఉ.దాదాపు 11 గం లకు తన ఇద్దరు మిత్రులతో చేపల వేట కోసం గ్రామం లో మైసమ్మ చెరువుకు వెళ్ళాడు. వేట సమయంలో దాదాపు 12 గంలకు ప్రమాదవశాత్తు చెరువులో మునిగి గల్లంతయ్యాడు. రమేష్ తో వేటకు వెళ్ళిన వారు పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ సృజన సిబ్బంది తో పాటు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో రమేష్ కోసం చెరువులో వెతకడం ప్రారంభించారు. అలాగే రామాయంపేట అగ్ని మాపక కేంద్రానికి సమాచారాన్ని అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు దాదాపు రెండు గంటలు శ్రమించిన అనంతరం రమేష్ మృత దేహాన్ని ఒడ్డుకు చేర్చారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయం పేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సైలెన్స్ పీరియడ్‌లో ప్రచారం నిషేధం

**- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి. వి. శ్రీనివాస రావు,**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 09 ఫిబ్రవరి

మెదక్ జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళి ప్రకారం నేటి సాయంత్రం 5.00 గంటలతో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి. వి. శ్రీనివాస రావు, తెలిపారు. సాయంత్రం 5గంటలకు అమల్లోకి వచ్చే సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు లేదా ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. సైలెన్స్ పీరియడ్ సమయంలో సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఈ అంశం పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ రోజు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా మరియు నిర్భయ వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించామని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎన్నికల నిబంధనలను గౌరవించి పోలీస్ శాఖకు సహకరించాలని,




అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

# గద్వాల మున్సిపల్ గడ్డ పై ఎగిరేది గులాబీ జెండానే

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 09/02/26




కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలంటే బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలి. మీడియా సమావేశంలో పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్,మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డా.ఆంజనేయ గౌడ్ గారు. నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డా. ఆంజనేయ గౌడ్,బాసు హనుమంతు నాయుడు, బీఎస్. కేశవ్ గార్లు పాల్గొన్నారు. గద్వాల మున్సిపల్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ ఆశీర్వాదంతో గద్వాల నియోజకవర్గం ప్రజలు అందించిన విజయంతోనే ఎమ్మెల్యే గా కృష్ణమోహన్ రెడ్డి అయ్యారని గుర్తు చేశారు. కానీ,బీఫామ్ ఇచ్చి, ఎమ్మెల్యేగా గెలిపించిన బిఆర్ఎస్ పార్టీనీ నమ్మకద్రోహం చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. గత కేసీఆర్ గారి ప్రభుత్వం గద్వాల జిల్లా తెచ్చి ఉపాధి అవకాశాలు పెంచామని,రైతు భరోసా, 24గంటల మంచినీరు ,పార్కుల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గద్వాల ప్రాంతానికి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు..ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు లని కోరారు. మాయమాటలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రెండేళ్లలో సాధించింది ఏమి లేదని కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలంటే మున్సిపల్ ఎన్నికల విజయం నాంది కావాలని పిలుపు ఇచ్చారు. బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే,గద్వాల టౌన్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ నెల 11వ తేదీన అనగా బుధవారం రోజు జరిగే మున్సిపల్ ఎన్నికల్లోబి రపార్టీ బలపరిచిన 37వార్డులలో అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి, వేయించి, భారీ మెజారిటీతో గెలిపించాలని గద్వాల టౌన్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి,కోటేష్,సూర్య గౌడ్, అంగడి బసవరాజ్, రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు,చక్రిధర్ రెడ్డి, ఎస్.రాము నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, రాజు నాయుడు, లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, రజిని బాబు, శ్రీనివాసులు, మహేందర్, వీరేష్ మరియు వివిధ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీలో పన్ను ప్రకంపనలు

**- తెరపైకి దమ్మపేట ఫార్ములా.. గులాబీ దళం సంచలన ప్రకటన**

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 9, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట రాజకీయాల్లో ఊహించని మలుపు చోటుచేసుకుంది. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్లను ఆకర్షించే దిశగా బీఆర్ఎస్ (గులాబీ దళం) సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. బీఆర్ఎస్ గెలుపు సాధిస్తే అశ్వారావుపేట మున్సిపాలిటీలో ఇంటి పన్ను వసూలు చేయబోమని ఆ పార్టీ నేతలు బహిరంగంగా ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దమ్మపేట ఫార్ములా అశ్వారావుపేటకు! గతంలో దమ్మపేట గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ తరహాలోనే, ఇప్పుడు అదే "టాక్స్ ఫ్రీ" మోడల్‌ను అశ్వారావుపేట మున్సిపాలిటీలో అమలు చేస్తామని బీఆర్ఎస్ ప్రకటించింది. గెలుపు సాధించిన వెంటనే ఇంటి పన్నును పూర్తిగా రద్దు చేస్తామని, ప్రజలపై అదనపు భారం మోపబోమని గులాబీ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఓటర్లలో మిశ్రమ స్పందన ఈ




ప్రకటనతో మున్సిపాలిటీ పరిధిలోని మధ్యతరగతి, పేద వర్గాల ఓటర్లలో ఆసక్తి పెరిగినట్టు తెలుస్తోంది. రోజురోజుకూ పెరుగుతున్న పన్నులు, ఫీజులతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది ఊరటనిచ్చే అంశంగా మారిందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. అయితే మరికొందరు మాత్రం మున్సిపల్ ఆదాయం తగ్గితే అభివృద్ధి పనులు ఎలా నిర్వహిస్తారు? అన్న ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ప్రతిపక్షాల విమర్శలు బీఆర్ఎస్ ప్రకటనపై కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నుంచి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. "ఇది ఎన్నికల స్టంట్ మాత్రమే", "చట్టపరంగా సాధ్యమా?", "పన్నులే లేకుండా మున్సిపాలిటీ ఎలా నడుస్తుంది?" అంటూ ప్రత్యర్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలను మభ్యపెట్టే హామీలతో ఓట్లు రాబట్టే ప్రయత్నమని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. రాజకీయ వేడి పెరిగిన అశ్వారావుపేట ఇంటి పన్ను రద్దు హామీతో అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలు మరింత హాట్ టాపిక్‌గా మారాయి. అభివృద్ధి హామీలు,సంక్షేమ పథకాలకు తోడు ఇప్పుడు "టాక్స్ ఫ్రీ పాలన" నినాదం తెరపైకి రావడంతో వచ్చే రోజుల్లో రాజకీయ వాగ్వాదాలు మరింత తీవ్రమయ్యే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, బీఆర్ఎస్ సంచలన ప్రకటన అశ్వారావుపేట ఎన్నికల సమీకరణాలను ఎంతవరకు మార్చుతుందో, ఓటర్లు దీనిని ఎంతవరకు విశ్వసిస్తారో వేచి చూడాల్సిందే.

## జోగులాంబ గద్వాల జిల్లా 19 వ వార్డులో డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నాగర్ కర్నూల్ ఎం పీ మల్లు రవి విస్తృత ప్రచారం




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 09/02/26

జోగులాంబ గద్వాల జిల్లా 19 వ వార్డులోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నర్సింహులు యాదవ్ గారి ప్రచారంలో శ్రీ రాజీవ్ రెడ్డి గారు,ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు మరియూ ఎంపీ మల్లు రవి గారుపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 200 యూనిట్ కరెంట్ మరియు ఉచిత బస్సు సౌకర్యం,ఇందిరమ్మ ఇళ్లు, ఖాళీ స్థలం ఉన్నా వారికి ఐదు




లక్షల సహాయన్నీ, వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థినీ భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు.అదే విధంగా కూడా ప్రభుత్వం తరపున వచ్చిన అన్ని పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు చేరవేస్తానని వారు చెప్పడం జరిగింది.

# మున్సిపల్ ఎన్నికల సూచనలు పాటించాలి కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, ఫిబ్రవరి 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో గల నాలుగు మున్సిపాలిటీలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలోమున్సిపల్ ఎన్నికల సందర్భంగా ముఖ్య సూచనలు జిల్లా కలెక్టర్ చేశారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి ఫిబ్రవరి 9 సాయంత్రం నుండి ప్రచారాలకు నిషేధం విధించి నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. 1. ప్రచారం పై నిషేధం ఫిబ్రవరి 9 సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికల ముగిసే వరకు, నాలుగు మున్సిపాలిటీలలో ఏవైనా బహిరంగ ఎన్నికల ప్రచారాలు, సమావేశాలు, ఊరేగింపులు మానవీయం గా నిషేధించబడ్డాయి. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, ఎంసిసి బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలనీ కలెక్టర్ సూచించారు. 2. మద్యం, కల్లు దుకాణాల మూసివేత మున్సిపల్ పోలింగ్ దృష్ట్యా, ఫిబ్రవరి 9 సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసే వరకు, మద్యం కల్లు దుకాణాలను మూసివేయాలని అలాగే, ఫిబ్రవరి 13న కౌంటింగ్ జరుగుతున్న సందర్భంగా మద్యం, కల్లు దుకాణాలు మూసి వేయడం, డ్రై డే అమలు కొనసాగించడం తప్పనిసరి అని తెలిపారు. 3. ఓటింగ్ కోసం గుర్తింపు కార్డులు ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల సమయంలో,ప్రజలు తమ ఓటు హక్కును వినియోగి ంచడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చినప్పుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకెళ్ళాలని కలెక్టర్ సూచించారు. అందులో ముఖ్యమైనవి: ఓటర్ కార్డు ఆధార్ కార్డు ఉపాధి హామీ జాబ్ కార్డు ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్ కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డు లేబర్ గుర్తింపు కార్డు ఇండియన్ పాస్పోర్ట్ ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక



గుర్తింపు కార్డు దివ్యాంగుల గుర్తింపు కార్డు తదితరాలు. ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

– జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, ఫిబ్రవరి 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత నోడల్ అధికారులతో మినీ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియల పై సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడలలో నిర్వహించనున్న ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన పోలింగ్ సిబ్బంది పంపిణీ (డిస్ట్రిబ్యూషన్), పోలింగ్ నిర్వహణ, ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) ప్రతి దశను పూర్తి పారదర్శకతతో, చట్టబద్ధంగా ,లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు, షామియానా వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని ఎన్నికల నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ సమయంలో చెక్‌లిస్టుల ప్రకారం సరైన పరికరాలు అందజేయాలని, పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా , గట్టి బందోబస్తు ఏర్పాట్లు ఉండేలా చూడాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను భద్రతతో స్ట్రాంగ్ రూంలకు తరలించి, కౌంటింగ్ రోజున నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు జరగాలని స్పష్టం చేశారు. కౌంటింగ్ హాలులో టేబుల్ ఏర్పాటు, కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు, భద్రత చర్యలు, త్రాగునీరు ,కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ



కెమెరాలు, బ్యారికేడ్లు వంటి భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులంతా బాధ్యతతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. రేపు మంగళవారం ఎన్నికల అధికారులు సకాలంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు చేరుకొని తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఎన్నికల సామగ్రిని సరిచూసుకోవాలని ఉదయం 7.00 గంటలకే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, వివిధ శాఖల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ అనుచిత వ్యాఖ్యల పై కాంగ్రెస్ ఫిర్యాదు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ నాయకులు సోమవారం తొర్రూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అనుచితమైనవని పేర్కొంటూ, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ, యూత్ కమిటీల ఆధ్వర్యంలో ఎస్సై ఉపేందర్‌కు పిటిషన్ అందజేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్‌లు మాట్లాడుతూడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ సభలో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని విమర్శించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిపై ఈ స్థాయి మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. సీఎం పరువును దిగజార్చేలా మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదని స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలు హద్దులు దాటి వ్యక్తిగత దూషణల స్థాయికి వెళ్లడం ప్రజలు సహించరని హెచ్చరించారు. సంస్కారహీనంగా మాట్లాడిన కేటీఆర్ పై తగిన



సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, సర్పంచ్‌లు మై పాషా, బంగారు రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, యూత్ నాయకులు హరికృష్ణ, పట్టణ మహిళా నాయకులు ధరావత్ జమున సోమన్న, వెలుగు మహేశ్వరి, యశోద, రాణి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

కామారెడ్డి , ఫిబ్రవరి 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పి ఆర్ టి యు టి ఎస్ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, కామారెడ్డి జిల్లా పి ఆర్ టి యు భవన్‌లో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో భారీ రక్తదాన శిబిరం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అల్లాపూర్ కుశాల్ అధ్యక్షత వహించారు. ఈ రక్తదాన శిబిరానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 153 మంది ఉపాధ్యాయులు, పి ఆర్ టి యునాయకులు రక్తదానం చేసి మానవతా విలువలకు ప్రతీకగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పి ఆర్ టి యు సంఘం ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ అనేక విజయాలు సాధించడమే కాకుండా, సమాజానికి అవసరమైన ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడే అవకాశాన్ని కల్పిస్తున్న పి ఆర్ టి యుసేవాభావం ప్రశంసనీయం. గతంలో కూడా పి ఆర్ టి యుసంఘం వరద సహాయ నిధికి రూ.7 లక్షలు విరాళంగా అందించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను మరింత పెంపొందిస్తాయి" అని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ, పి ఆర్ టి యు సంఘం 50 ఏళ్ల చరిత్రలో భాగంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు, సమాజ సేవను కూడా లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న మాట్లాడుతూ, పి ఆర్ టి యుసంఘం గత ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, రెండు సార్లు గవర్నర్ గారి ప్రశంసలు అందుకోవడం గర్వకారణం. ప్రస్తుత పరిస్థితుల్లో రక్తదానం అత్యంత అవసరమైందని" పేర్కొన్నారు. రక్తదాన శిబిరం అనంతరం, ఇటీవల మధ్యకాలం లో పదవీ విరమణ పొందిన పిఆర్ టి యు సంఘం ఉపాధ్యాయులను, కామారెడ్డి జిల్లా పిఆర్ టి యు శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కుశాల్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుశాల్, ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, డీఈవోరాజు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు రాజన్న, రాష్ట్ర బాధ్యులు మధుసూదన్ రెడ్డి,రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు, పిఆర్ టి యు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ప్రధానోపాధ్యాయురాలు సావిత్రికి పదవి విరమణ సన్మాన మహోత్సవం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని అయోధ్యా పురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న , టి.సావిత్రి పదవి విరమణ సందర్భంగా, పిఆర్‌టి యు టి ఎస్. ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యా యురాలు టి. సావిత్రి ఉద్యోగంలో చేరింది మొదలు, గత ముప్పై ఆరు సంవత్సరాలుగా పీఆర్టీయూ లోనే కొనసాగి, ఈ నెలలో పదవీ విరమణ చేయబోతున్న సీనియర్ కార్యకర్త టి.సావిత్రి అనే నన్ను ఘనంగా సన్మానిం చడం చాలా సంతోషకరంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. తనను ఘనంగా సన్మానించిన తన తోటి ఉపాధ్యాయులకు, పిఆర్టియుటిఎస్. ఉపాధ్యాయ సంఘం బాధ్యులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సురక్షిత బ్యాంకింగ్ మొదటి అడుగు కేవైసీ

కామారెడ్డి , ఫిబ్రవరి 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'సురక్షిత బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగు కేవైసీ' అనే ఇతివృత్తంతో ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు2026 నిర్వహించాలని ప్రతిపాదిం చడమైనది.ఈ వారోత్సవాల సందర్భంగా రీకేవైసీ, సీకేవైసీ అప్‌డేషన్, నిద్రాణ మైన ఖాతాల పునరుద్ధరణ, ఖాతా నిర్వహణతో పాటు కేవైసీ సంబంధిత మోసాల నివారణ పై ప్రత్యేకంగా దృష్టి సారించబడుతుందని తెలియజేయ డమైనది. సూచనల మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'ఒక బ్యాంకు శాఖ ఒక గ్రామసభ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించడమైనది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలోని ప్రజలందరూ సీకేవైసీ, రీకేవైసీని సకాలంలో అప్‌డేట్ చేసుకోవాలని, నిద్రాణమైన ఖాతాలను పునరుద్ధరించుకోవాలని, అలాగే కేవైసీ సంబంధిత సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం కామారెడ్డి జె. చంద్రశేఖర్, కామారెడ్డి బ్రాంచ్ నుండి వి. వినోద్, ఎన్డీసీసీబీ బ్యాంక్ నుండి రాకేష్ కుమార్, యూనియన్ బ్యాంక్ నుండి సుజీత్, ఐఓబి బ్యాంక్ నుండి సాగర్తో పాటు ఇతర బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్‌లో ముగ్గురు లిక్కర్ స్మగ్లర్లను పట్టుకున్న స్టేట్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

ఉప్పల్ హెచ్ఎండిఎ లేఔట్ లో ముగ్గురు లిక్కర్ బంకులర్లను పట్టుకున్న స్టేట్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వారి నుండి మూడు లక్షల యాభై వేల రూపాయల విలువ గల 84 జానీ వాకర్ టీచర్స్ స్కాచ్ బాటిళ్లు, ఒక కారు స్వాదీనం, రిమాండ్ కి తరలింపు ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో స్టేట్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ప్రదీప్ రావు మీడియా సమావేశం ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ నోయిడా డిల్లీ నుండి అక్రమంగా లిక్కర్ హైదరాబాద్ కి వస్తుందనే సమాచారంతో స్టేట్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఉత్తరప్రదేశ్ కి చెందిన కారును ఉప్పల్ లో తనిఖీలు చేయగా గోపాల్ రెడ్డి, ప్రసాద్, ఆదిత్య ప్రతాప్ అనే ముగ్గురు వ్యక్తులు 84 స్కాచ్ లిక్కర్ బాటిళ్లతో పట్టుబడ్డారు వీటి విలువ మూడున్నర లక్షలు తక్కువ ధరలకు నోయిడా డిల్లీ ప్రాంతాల్లో లిక్కర్ కొనుగోలు చేసి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయాలుజరుపుతున్నారు ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నాము.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి. కలెక్టర్ స్నేహ శబరీష్.

ఫిబ్రవరి 9 తెలంగాణ పత్రిక

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ప్రజల నుండి 118 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత అధికారులు త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.

తెలంగాణ పత్రిక



## 65 వేల సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని బొల్లెపల్లి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన, వస్కుల ప్రేమ్ కుమార్ గత కొన్ని నెలల క్రితం యాక్సిడెంట్ లో గాయపడి చికిత్స పొందగా, వైద్యానికి అయ్యే ఖర్చు ఎక్కువ అవుతుం డడంతో చికిత్స చేయించుకోలేని పరిస్థితి ఎదుర్కోవడంతో, సీఎం సహాయ నిధి కింద ప్రేమ్ కుమార్ దరఖాస్తు చేసుకున్నాడు. సీఎంఆర్ పథకం కింద చెక్కు మంజూరు కావడంతో, అట్టి చెక్కును పిఎసిఎస్. గూడూరు చైర్మన్ చల్ల లింగారెడ్డి చేతుల మీదుగా, 65 వేల రూపాయల చెక్కును ప్రేమ్ కుమార్ కు అందజేశారు. సీఎం సహాయ నిధి కింద ఈ చెక్కు రావడం తో కొంత ఊరటనిచ్చిందని ప్రేమ్ కుమార్తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్ల లింగారెడ్డి, అన్న వెంకన్న, మందుల సారయ్య, జనగం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డి పల్లి వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

**– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

ఆమనగల్ మున్సి పాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు ఎన్నికల ప్రచారంలో ఆమనగల్ మున్సిపాలిటీ 4వ వార్డు జంగారెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి దుడ్డు కృష్ణ యాదవ్ కి మద్దతుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తో పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుడ్డు కృష్ణ యాదవ్ కు మద్దతుగా ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించడం జరిగింది. చెయ్యి గుర్తుకి ఓటు వేసి బారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లకు సూచించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎంపీ ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారం.

ఫిబ్రవరి 09 తెలంగాణ పత్రిక



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలో ఎంపీ ఈటల రాజేందర్ గారు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భం గా ముదిరాజ్ సంఘం దళిత సామాజిక వర్గాల ప్రతినిధులు, ప్రజలతో ముఖ్య నాయకులతో, వివిధ సంఘాల నాయకులతో ఆయన ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం లో దేశం సురక్షితంగా, శ్రీసుభిక్షంగా ఉంది. మన వార్డులు, నగరాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ, అమృత్ పథకాల ద్వారా భారీగా నిధులు కేటాయిస్తోంది. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యం“ అని పేర్కొన్నారు. ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థుల ను కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి,భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# మహిళల పై లైంగిక వేధింపులు అరికట్టాలి

**– అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేయాలి**

**– జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఏ.ప్రమీల**

కామారెడ్డి ,ఫిబ్రవరి 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల ను అరికట్టుటకు అంతర్గత ఫిర్యాదు. కమిటీలను ఏర్పాటు చేయాలనీ కామారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి ప్రమీల ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాలో అన్ని కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వం , ప్రైవేటు రంగాలకు చెందిన సంస్థలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013 ప్రకారం అశ్లీల వ్యాఖ్యలు, అసభ్య ప్రవర్తన, శారీరక వేధింపులు నేరంగా పరిగణించబడతాయి, కావున తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటి ఏర్పాట్లు చేయవలసింధిగా ఆమె తెలిపారు. She bol portal web site :http://shebol.wcd.gov.in ఐసీసీ ఏర్పాటు చేసుకోవాలని, ఐసీసీవివరాలు షి బాక్స్ పోర్టల్లో నమోదు చేయని సంస్థల పై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు వెంటనే అంతర్గత ఫిర్యాదు కమిటినీ ఏర్పాట్లు చేసి పూర్తి వివరాలు ఆన్లైన్ షి బాక్స్ పోర్టల్లొ నమోదు చేయాలని కోరారు. అంతర్గత ఫిర్యాదు కమిటీ సభ్యుల వివరాలు జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో అందించాలని తెలిపారు, ఈ విషయాన్ని గమనించి తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను, విద్యా సంస్థల యాజమాన్యాలకు తెలియజేశారు. షి బాక్స్ పోర్టల్ లో మీ పిర్యాధును నమోదుచేయవచ్చు మరియు స్టేటసూసుకోవచ్చు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతాము. ఏ ఒక్క మహిళా ఉద్యోగి కూడా భయపడాల్సిన అవసరం లేదు. కాలపరిమితి: సంఘటన జరిగిన మూడు నెలల లోపు పిర్యాదుచేసే అవకాశం ఉందని తెలిపారు. కమిటీ సభ్యులు ఈ విధంగా ఉండేలాగా చూసుకోవాలని చెప్పారు: 1 అధ్యక్షురాలు సీనియర్ మహిళా ఉద్యోగి, 2 కనీసం 2 సభ్యులు – మహిళా హక్కులు/ సామాజిక సేవలపై అవగాహన ఉన్న ఉద్యోగులు, 3. బాహ్య సభ్యుడు – ఎన్ జీఓ / మహిళా సమస్యల పై అనుభవం ఉన్న వ్యక్తి కమిటీలో కనీసం 50% మహిళలు ఉండాలి. అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన నంబర్లు: మహిళా హెల్ప్ లైన్ నంబర్181 పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100.

## మహా శివరాత్రి జాతర నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు, వేములవాడ మున్సిపల్, శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ అధికారులతో సమీక్ష





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 09, తెలంగాణ పత్రిక

మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలో పారిశుధ్య పనులు పకడ్బందీగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ ను పలు జోన్లుగా పారిశుధ్య పనుల నిర్వహణకు వేములవాడ మున్సిపల్, శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ అధికారులు జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. ఈ నెల 14 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు వేములవాడలో మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణాన్ని 20 జోన్లుగా విభజించి ప్రతి జోనుకు ఒక పంచాయతీ కార్యదర్శిని ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించి.. వారికి సిబ్బంది, శానిటేషన్ పరికరాలు ఇస్తామని తెలిపారు. వీరు అందరూ ఈ నెల 13 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు వేములవాడలో సేవలు అందించాలని సూచించారు. పార్కింగ్, ఇతర ప్రాంతాల్లో చెత్తాచెదారం నిలువ ఉండకుండా చూడాలని ఆదేశించారు. జాతర ప్రదేశాల్లో స్వచ్ఛంగా.. పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పారిశుధ్య పనులు చాలా కీలకమని, అందరూ సమన్వయం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, డీపీఓ షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**– ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**– మీడియా సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ముగియడంతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ తేదీన జరగబోయే ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘి ంచిన వారి పై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుం దన్నారు. ఇప్పటివరకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని 33 డివిజన్లలో 34,000/-ల రూపాయల విలువగల 40 లీటర్ల మద్యాన్ని, 2,70,000/- రూపాయల విలువ గల 5.5 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ను ఉల్లంఘించినందుకు గాను మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని,110 కేసుల్లో 258 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు.33 డివిజన్లలోని 41 పోలింగ్ స్థానాలలో 110 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో 65 పోలింగ్ కేంద్రాలు సున్నితమైనవిగా,45 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా మద్యం నగదు ఇతరత్రా వస్తువులను సరఫరా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా శాంతిభద్రతల కు విగాథం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

## ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**– పురవీధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు**

**– డిఎస్పి నరేందర్ గౌడ్**

రామయంపేట ఫిబ్రవరి 09 తెలంగాణ పత్రిక




మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రంలో బుధవారం జరిగే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సోమవారం రోజున ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ ఉద్దేశం ఏంటంటే ఓటర్లలో నమ్మకాన్ని నిర్భయంగా ఓటు వేయడానికి నిష్పక్షపాతంగా ఓటు వేయడానికి సానుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు వేసామని ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా వచ్చి ఓటు వేయాలని ప్రజలకు ఓటర్లకు భరోసా కలిగించడానికి మీ భద్రత మా బాధ్యత అనే నినాదంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని.మున్సిపాలిటీలో కొన్ని సమస్యాత్మకంగా ఉన్న వార్డులను గుర్తించి సీఐ వెంకట్ రాజా గౌడ్,ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్, క్యూ ఆర్ టి సిబ్బందితో పాటు జిల్లా పోలీసులతో కలిసి సుమారు 100 మందితో 12 వార్డులలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు.ఎన్నికలవేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు రాజకీయ నాయకులు సహకరించాలన్నారు.రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఐదు వార్డులు సమస్యాత్మకంగా గుర్తించామని సంబంధిత వార్డులలో 150 మంది సిబ్బందితో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు అన్నారు.